ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# వార్త
ఆదివారం 25, మే 2025 | 16 పేజీలు



ఖమ్మం బ్యూరో,ప్రభాతవార్త : వేలకోట్ల ప్రజా సంపదను దోచుకుని, పదేళ్ల పాటు ఫామ్ హౌజ్ లకే పమితమై పాలనను గాలికొదిలేసిన దొరలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు మాట్లాడుతున్నారని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టివిక్రమార్క తీవ్ర స్థాయిలో గత బిఆర్ఎస్ పాలనపై విరుచుకుపడ్డారు. జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో శని వారం రాష్ట్ర మంత్రులు భట్టివిక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగు లేటి శ్రీని వాసరెడ్డి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖు స్థాపనలు ప్రారంభోత్సవాలు చేశారు.ఈసందర్భంగా వైరా నియోజకవర్గ మైన వైరా జూనియర్ కాలేజ్ లో జరిగిన జాబ్ మేళా కార్యక్ర మంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర సంపదను దోపిడీ చేసి,పాలనలో అన్ని రంగాల్లో వైఫల్యం చెందిన గత ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించి... ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వాన్ని అధికారం లోకి తీసుకొ చ్చారని రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసు కెళ్తున్న ప్రజా ప్రభుత్వంపై కొన్ని శక్తులు కుట్ర పూరి తంగా వ్యవహరి స్తున్నాయని వారి ఎడల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.

2వ పేజీలో...

## దోచుకున్నసంపద పంపిణీలో..
# విభేదాలు

**వేల కోట్ల ప్రజా సంపదను దోచుకుని,ఫామ్ హౌజ్‌లకు పరిమితమయ్యారు**

**ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వంపై గత పాలకుల కుట్ర**

దోచి,దాచుకున్న రాష్ట్ర సంపద పంపకాలు విషయంలో కుటుంబంలో వచ్చిన విభేదాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో భాగంగానే ప్రజా ప్రభుత్వం పై అవాకులు,చావాకులు పేలుతున్నారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో పాల్గొందని గత ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందిందని విమర్శించారు.ఇందిరమ్మ రాజ్యం రాగానే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి...గ్రూప్ 1,2 పరీక్షలను



2వ పేజీలో...

## సీతారామ ప్రాజెక్ట్ టన్నెల్
# పనులు వేగవంతం

**మంత్రి తుమ్మల కృషితో 400 మీటర్ల నుంచి 1200 మీటర్లకు చేరిన టన్నెల్**

**రబీపంట సాగుకు గోదావరి జలాలు**

సత్తుపల్లి మే 24 ప్రభాతవార్త

సత్తుపల్లి అశ్వరావుపేట నియో జకవర్గంలోని రైతాంగానికి సత్తు పల్లి ట్రంకు ద్వారా లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందించేందుకు ఇంజనీరింగ్ అధికారులు డిజైన్ చేశారు. సత్తుపల్లి ట్రంకు 43 కిలోమీటర్ల పొడవు ఉన్నప్పటికీ









2వ పేజీలో...

## రూ.3.49 కోట్ల విలువ చేసే గంజాయి స్వాధీనం

కొత్తగూడెం క్రైం, మే 24 – ప్రభాతవార్త:

విశ్వసనీయ సమాచారం మేరకు టేకులపల్లి పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా శనివారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముత్యా లంపాడు క్రాస్ రోడ్ సమీపంలో గల






## దోచుకున్న సంపద పంపిణీలో విభేదాలు

(మొదటి పేజీ తరువాయి..)

విజయవంతం గా నిర్వహించమన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరం లోనే 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని... రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలన్నిం టిని భర్తీ చేస్తామని పేర్కొన్నారు. యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు గాను 9 వేల కోట్ల పెట్టుబడి తో రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర అవతరణ దినోత్సవం అయిన జూన్ 2న ఎంపికైన యువతకు ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రైతులకు 21వేల కోట్లతో రూ. 2 లక్షల రుణమాఫీ చేశామని, రైతు భరోసా కింద 18 వేల కోట్లు బడ్జెట్ లో పెట్టమని వివరించారు. పంటల బీమా పథకాన్ని అమలు చేస్తూనే, సన్న వడ్లు పండించిన రైతులకు క్వింటా ఒక్కంటికి రూ.5 వందలు బోనస్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు 5 లక్షల రూపాయల విలువైన ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, వైరా ఎమ్మెల్యే రాం దాస్ నాయక్, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, నాయుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ టన్నెల్ పనులు వేగవంతం

(మొదటి పేజీ తరువాయి..)



ఇప్పటివరకు 35 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయి మిగిలిన ఎనిమిది కిలోమీటర్ల పనులు పూర్తి చేయటానికి ఇంజనీరింగ్ అధికారులు శరవేగంగా కృషి చేస్తున్నారు. ప్రధాన కాలువ పనులు నూట పది కిలోమీటర్లు మేర పూర్తి అయినప్పటికీ సత్తుపల్లి ప్రాంతంలో యాతాలకుంట సమీపంలో నిర్మిస్తున్నటన్నేల్ పనులు పూర్తి అయితేనే ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందే అవకాశాలు ఉన్నాయి. రూ 60 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించే ఈ టన్నెల్ పొడవు 1800 మీటర్ల ఉన్నప్పటికీ నాటి టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఈ పని 400 మీటర్ల వరకే పూర్తి అయి నిధులు లేక స్తబ్దతగా పడి ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ ప్రాంతవాసి ఖమ్మం ఎమ్మెల్యే గా గెలిచి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్టు ఆగిపోయిన పనులు పై దృష్టి కేంద్రీకరించి ఆ శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోసమీక్షలు నిర్వహించి ఆగిపోయిన పనులను గాడిలో పెట్టించారు. సీతారామ ప్రాజెక్టు కింద భూములు కోల్పోతున్న నిర్వాసితులకు యాతాలకుంట, బుగ్గపాడు గ్రామాల రైతాంగానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారికి నిధులు విడుదల చేయించి నేరుగా వారి ఖాతాల్లో నష్టపరిహారం జమ్ చేయడం జరిగింది. మంత్రి తుమ్మల కృషితో యాతాల కుంట వద్ద ఆగిన టన్నల్ 400 మీటర్ల దగ్గర నుండి 1200 మీటర్లు పని వేగవంతంగా చేయించడం జరిగింది. ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి అశ్వరావుపేట ఎమ్మెల్యేలు డాక్టర్ మట్ట రాగమయి దయానందు జారే ఆదినారాయణ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లు ముజ్మల్ ఖాన్ జితేష్ వి పాటిల్ లతో ఈ ప్రాంతాన్ని సీతారామ ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ ఏ శ్రీనివాస్ రెడ్డి సూపరిడెంట్ ఇంజనీర్( ఎస్ ఈ) ఎస్ శ్రీనివాస్ రెడ్ల ఆధ్వర్యంలో పరిశీలించి ఈ ప్రదేశంలోని ఏజెన్సీ క్యాంప్ ఆఫీసులో ఆ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించిమిగిలిన 600 మీటర్లు నాలుగు నెలల్లో పూర్తి చేసి గోదావరి జలాలను ఈ ప్రాంత రైతాంగానికి అందించి సస్యశ్యామలం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరావు అధికారులకు దిశా నిర్దేశం చేయటం జరిగింది. రోజుకి ఈ టన్నెల్ పనులు మీటర్ నర రెండు మీటర్ల చొప్పున జరుగుతున్నాయని లోన భాగంలో నీళ్ల ఊరటం, వర్షాలు ఉంటే వచ్చిన నీళ్ల బయటికి పంపించే వరకు పనులు జాప్యం జరుగుతుందని ఇంజనీరింగ్ అధికారులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనాప్పటికీమంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదల కృషి ఫలితంగా గోదావరి జలాలు ఈ అక్టోబర్ నెలకి సత్తుపల్లి ప్రాంతానికి రప్పించే ప్రయత్నంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఛాయా శక్తుల కృషి చేస్తున్నారు.

# రూ.3.49 కోట్ల విలువ చేసే గంజాయి స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి..)

సులానగర్ మినిస్ట్రీ చర్చ్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో ఎస్కార్ట్గా వస్తున్న కారు నెంబర్, ఐచర్ వ్యాన్ను ఆపి తనిఖీ చేయగా 698 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగింది. సుమారుగా 3,49,00,000 రూపాయల విలువ గల ఇట్టి గంజాయిని పోలీసులు స్వాదీనం చేసుకోవడమైనది. ఐచర్ వ్యానులో ఉన్న ముగ్గురు వ్యక్తులను కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టడం జరిగింది. ఇట్టి నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన, కొనుగోలు చేసిన వ్యక్తులు మరియు రవాణా చేస్తున్న వ్యక్తులందరిపై కేసు నమోదు చేసి అట్టి రవాణాకు ఉపయోగించిన ఐచర్ మరియు కారు ను మరియు 5 మొబైల్ ఫోన్లను కూడా సీజ్



చేయడం జరిగినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సీలేరు అటవీ ప్రాంతం నుండి హర్యానా రాష్ట్రం, కురుక్షేత్ర ప్రాంతానికి అక్రమంగా ఇట్టి గంజాయిని రవాణా చేస్తున్నట్లు విచారణలో తేలింది. పట్టుబడిన నిందితులందరూ కురుక్షేత్ర జిల్లాకు చెందిన ప్రిన్స్ కుమార్ ఆదేశాలతో పార్సిల్ సర్వీస్ మాటున ఇట్టి గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డారు.

**– పట్టుబడిన ఆరుగురు వ్యక్తుల**

వివరాలు...

హర్యానా రాష్ట్రం కురుక్షేత్ర జిల్లాకు చెందిన సందీప్ కుమార్ అలియాస్ రింకు లక్విందర్, అమర్ నాధ్ కుమార్ అలియాస్ అమర్ నాధ్, పవన్ కుమార్, రాజ్ కుమార్ అలియాస్ వినోద్, కృషన్ కుమార్ అలియాస్ కాలే ను పట్టుకున్నారు. వీరికి గంజాయి అమ్మిన వ్యక్తులు హరి ఖారా, ప్రిన్స్ కుమార్ (హర్యానా రాష్ట్రం). ఈ రోజు పట్టుబడిన ఆరుగురు వ్యక్తుల ను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టునకు తరలించడం జరిగినది. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న టేకులపల్లి సిఐ టి.సురేష్, ఎస్సై తి.రాజేందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు, సిబ్బందిని ఎస్పి రోహిత్ రాజు ప్రత్యేకంగా అభినందించారు.

## రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

### -ఎమ్మెల్యే భూక్య మురళినాయక్

*మహబూబాబాద్ అగ్రికల్చర్, మే24, ప్రభాతవార్త:*



వర్షాకాలం సమీపిస్తున్నందున వివ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శనివారం స్థానిక రైతువేధికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అరికట్టాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడియాక్టు నమోదు చేయాలన్నారు. రైతులు అధికృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వెంటనే రషీదులు తీసుకోవాలన్నారు. అలాగే వరికొయ్యలను తగులబెట్టవద్దని తద్వారా భూసారం క్షీణిస్తుందన్నారు. అనంతరం రైతులకు సబ్సిడిపై పచ్చిరొట్ట విత్తనాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, ఉద్యానవన అధికారి మరియన్న, ఎడిఏ అజ్మీర శ్రీనివాసరావు, ఏవో టెక్నికల్ రాజు, మహబూబాబాద్ మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, కేసముద్రం ఏవో వెంకన్న, గూడూరు ఏవో అబ్దుల్ మాలిక్, నెల్లికుదురు ఏవో యాస్మిన్, ఇనుగుర్తి ఏవో రాంబాబు, మహబూబాబాద్ డివిజన్ ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరస్థుల ఉచ్చులో పడొద్దు

### -మరిపెడ సిఐ రాజ్‌కుమార్‌గౌడ్

*మరిపెడ, మే24, ప్రభాతవార్త:*



ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం మరిపెడ మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని అవగాహన కల్పించారు. ఎంఈవో అనితాదేవి అధ్యక్షతన జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని డబ్బులు కోల్పోవద్దని, మార్కెట్‌లో విరివిగా వాడుతున్న సోషల్‌మీడియాపై అవగాహన కల్పించారు. యాప్‌లను అవసరం మేరకే ఉపయోగించాలన్నారు. అనవసరపు యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దని, వ్యక్తిగత ఫొటోలను సోషల్‌మీడియాలో షేర్ చేయవద్దని, అపరిచిత వ్యక్తులతో మాట్లాడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సంతోష్‌కుమార్, అంజమ్మ, రిసోర్స్ పర్సన్స్ లింగాల మహేష్‌గౌడ్, లింగయ్య, యాదగిరి, వెంకన్న, శ్రీను, మంగు, మంగిలాల్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మినీ ట్యాంక్‌బండ్ పనులకు శంకుస్థాపన

### -2.42కోట్ల నిధులతో హాస్టల్ మంజూరు

### -ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

*బయ్యారం, మే24, ప్రభాతవార్త:*

ఇటీవల బయ్యారం మండలంలో ఇందిరాగాంధీ విగ్రహావిష్కరణకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ ఊరకుంట చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయాలని విన్నవించుకున్నారు. అందులో భాగంగా ఊరకుంట చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దేందుకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నధుల నుండి 10లక్షలు మంజూరు చేసి శనివారం మినీ ట్యాంక్‌బండ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే స్వయంగా జెసిబి ఎక్కి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి 2.42కోట్ల నిధులతో హాస్టల్ మంజూరు చేయడంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో రామాలయం, హనుమాన్ టెంపుల్‌కు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరగా సానుకూలంగా స్పందించి అతిత్వరలోనే గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని హామి ఇచ్చారు. అనంతరం గంధంపల్లి–కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు బోడ సాయి వివాహా రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## భర్తను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న భార్య

**- భర్తను మంచానికి కట్టేసిన కుటుంభీకులు**

**- భర్తతో పాటు మహిళకు దేహశుద్ధి**

**- మంచానికి కట్టేసి కొట్టిన భార్య**

అశ్వారావుపేట రూరల్, మే 24 ప్రభాతవార్త:



మండల పరిధిలోని వినాయకపురంలో మరో మహిళతో ఉన్న భర్తను రెడ్‌హ్యాండెడ్‌గా కుటుంబ సభ్యులతో పట్టుకొని భర్తను మంచానికి కట్టేసి దేహశుద్ధి చేసిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. వినాయకపురం గ్రామానికి చెందిన అబ్దుల్ హకీజ్ అనే వ్యక్తి మరో మహిళ అయిన భవానీతో ఇంట్లో ఏకాంతంగా ఉండగా హకీజ్ భార్య ఫాతిమా కుటుంబ సభ్యులతో కలిసి వారిని పట్టుకుంది. కుటుంభీకులతో కలిసి ఇరువురిని మంచానికి కట్టేసి అనంతరం బయటకు తీసుకువచ్చి కిటికీకి కట్టేసి దేహశుద్ధి చేశారు. ఈ




క్రమంలో భార్య ఫాతిమా మాట్లాడుతూ నా భర్త హకీజ్ భవాని అనే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని తనను వేధింపులకు గురిచేస్తున్నాడని, రెండేళ్ళుగా తనను, మాకు గల ఇద్దరు పిల్లల్ని పట్టించుకోవట్లేదని వాపోయింది. అక్రమ సంబంధం కారణంగానే తనకు భర్తదూరమయ్యాడని తనకు న్యాయం చేయాలంటూ మీడియా ముఖంగా ఫాతిమా కోరింది. అక్రమ సంబంధం పెట్టుకున్న నా భర్త తనను, పిల్లల్ని వేధిస్తున్నాడని తనకు న్యాయంచేయాలంటూ వేడుకుంది. కాగా సమాచారం అందుకున్న పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. భర్త హకీజ్‌తో పాటు భవానిని, ఫాతిమాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

## మణుగూరు ఏరియాలో 5 ఇండ్లలో చోరీ

మణుగూరు, ప్రభాతవార్త, మే 24 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలో 5 క్వార్టర్‌లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. కొందరు సింగరేణి ఉద్యోగులు తమ కుటంబ సభ్యులతో కలిసి ఊరు వెళ్లి శనివారం ఉదయం ఇంటికి తిరిగి వచ్చేసరికి పీవీ కాలనీలో ఎంసీ క్వార్టర్లకు తాళం పగలగొట్టి ఉన్నాయి. ఇండ్లలో బీరువాల్లో ఉన్న సుమారు 4 లక్షల నగదుతో పాటు సుమారు 20 తులాల బంగారంతో పాటువెండి వస్తువులు, లాప్ టాప్, టీవీలు, సిలిండర్‌లు వంటి వస్తువులు కన్పించకపోవడంతో పోలీస్‌లకు పిర్యాదు ఇచ్చారు. దీంతో ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, మణుగూరు ఎస్సై మేడా ప్రసాద్



ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వరుసగా క్వార్టర్స్ ఎంసీ టైపు 175, 183, 190, 195తోపాటు మరో క్వార్టర్లలోనూ దొంగలు చోరికి పాల్పడినట్లు పోలీస్‌లు గుర్తించారు. క్లూస్‌టీమ్‌ను, రప్పించి, ఫంగర్ ప్రింట్స్ సేకరించారు. డాగ్స్ స్క్వాడ్‌ను కూడా తీసుకువచ్చారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా ఇంతకు మందు ఈనెల 13న ఏకంగా ఒకే రోజు 7 క్వార్టర్లలో మరో 10 రోజుల్లోనే మరల ఐదు 5 క్వార్టర్స్‌లో చోరీ జరగడంతో పీపీ కాలనీ వాసులు భయపడిపోతున్నారు. రాత్రి వేళలో పోలీస్‌లు, సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది కలిసి కాలనీల్లో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులను కోరుతున్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి..

**- షీ టీమ్ ఎస్సై రమాదేవి**

ములకలపల్లి మే 24 ప్రభాతవార్త :

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా షీ టీమ్ ఎస్సై రమాదేవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలలో ఉపాధ్యాయుల వృత్తాంతర శిక్షణ కార్యక్రమంలో పాల్గొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ కు గాని మెయిల్ కి గాని రెస్పాండ్ కవద్దన్నారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏమైనా అనుమానాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేయాలని



తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై కిన్నెర రాజశేఖర్, ఎంఇఓ సత్యనారాయణ, ఆర్పీలు, సీఆర్పీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ

ములకలపల్లి మే 24 ప్రభాతవార్త :

మండలంలోని తిమ్మంపేట, పొగళ్లపల్లి, చౌటిగూడెం, మూకమామిడి, జగన్నాథపురం, సీతాయిగూడెం, కమలాపురం, పాతగంగారం గ్రామ పంచాయితీ లలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు శనివారం స్థానిక ఎంపిడిఓ గద్దె రేవతి, స్థానిక అధికారాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన ప్రతి ఒక్కరికి విడుతల వారీగా అందరికీ ఇండ్లు వస్తాయని ఎవరు అధైర్య పడద్దు అని తెలిపారు.



మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇండ్ల నిర్మాణం చేయాలని అలా చేయని వారికి సాంకేతిక లోపం కారణంగా బిల్లు లు మంజూరు కావని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, శివవరప్రసాద్, కార్యదర్శులు, సునిష్, ఇబ్రహీం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, దమ్మపేట మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కణితి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, కాంగ్రెస్ నాయకులు కారం సుదీర్, కొప్పుల రాంబాబు, సురభి రాజేష్, శనగపాటి రవి, కోరంపల్లి చెన్నారవు, మిరియాల అవినాష్, గుంట్రూ సాయి, కౌలూరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఈ నెలలోనే ఒకే పంచాయితీలో రెండు చోరీలు....

లక్ష్మీదేవిపల్లి, మే 24 - ప్రభాతవార్త:



లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఒకే పంచాయతీలో రెండు చోరీలు జరిగిన సంఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... లక్ష్మీదేవిపల్లి ప్రధాన రహదారి పక్కనే ఉన్న లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఈ నెలలో వరుసగా రెండు చోరీలు జరిగాయి. లక్ష్మీదేవిపల్లి లో నివాసం ఉంటున్న కే.రాజ్యలక్ష్మీ ఇంట్లో 19 తారీకు అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో ఇంట్లో దొంగతనం జరిగింది. హ్యాండ్ బ్యాగ్ లో ఉన్న ఒక తులం బంగారము పదివేల రూపాయల నగదుతో పాటు రూ.10,000 విలువ చేసే వెండి ఆభరణాలు చోరికి గురైన. దొంగతనం జరిగిన అనంతరం హ్యాండ్ బ్యాగును దొంగ బావర్చి హోటల్ పక్క రోడ్డున పడేసి వెళ్లిపోయాడు. బాధితురాలు లక్ష్మీదేవి పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గత 15 రోజుల క్రితం ఇదే లక్ష్మీదేవి పల్లి పంచాయతీలో వరుసగా మూడు ఇళ్లలో లో దొంగతనాలు జరిగాయి ఈ సంఘటనపై బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసులు నమోదు చేశారు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కానీ ఇప్పుడు వరకు దొంగలు దొరకలేదు. ప్రత్యేక నిగా బెట్టి దొంగలను పట్టుకోవాలని బాధితులు కోరుతున్నారు.

## విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి

ములకలపల్లి మే 24 ప్రభాతవార్త :



విద్యుత్ షాక్ తగిలి బాలుడు మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వీకే రామవరం గ్రామానికి చెందిన కోర్స అరవింద్ (13) రోజు మాదిరిగానే శనివారం సాయంత్రం స్నానం ఆచరించిన అనంతరం తన దుస్తులను ఇంట్లో బట్టలు ఆరేసుందుకు ఏర్పాటు చేసిన ఇనుపతీగ అరేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి మరణించాడు. చిన్న వయసులోనే తండ్రి మరణించడంతో తల్లి పద్మ అన్ని తానై ఆ కుటుంబాన్ని పోషించుకుంటు వచ్చింది.



కొడుకు చేతికి వచ్చే సమయంలో ఇలా జరిగిందని తల్లి రోదిస్తున్న తీరు చూపురులను కంటతడిపెట్టించింది. మృతుడి తల్లి పిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కిన్నెర రాజాశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి ధ్వంసం

తల్లాడ, మే 24, ప్రభాతవార్త



ఖమ్మం పోలీస్ కమీషనరేట్‌లోని వివిధ పోలీస్‌స్టేషన్‌లో పట్టుబడిన, సీజ్ చేసిన 90.706 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డిసిపి అడ్మిన్ నరేష్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసిపి రవి పర్యవేక్షణలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టేజ్ బర్నింగ్ ప్లాంట్‌లో శనివారం దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సిసిఆర్‌బి సిఐ స్వామి, తల్లాడ ఎస్సై కొండలరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రక్త సంబంధిత వ్యాధిగ్రస్తుల కొరకు రక్తదాన శిబిరాలు క్రమంగా నిర్వహిస్తాం

**-భద్రాచలం ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వి.శివ నాయక్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్ నందు గల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నందు శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రక్తదాన శిబిరాన్ని భద్రాచలం ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ వి.శివ నాయక్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ తరుణంలో వి. శివ నాయక్, విక్రాంత్ కుమార్ సింగ్‌లు శిబిరంలో రక్తదానం చేశారు. అదేవిధంగా ట్రాఫిక్ ఎస్సై పండగ తిరుపతిరావు, పోలీసు సిబ్బంది, పలువురు న్యాయవాదులు రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వి. శివ నాయక్ మాట్లాడుతూ భద్రాచలం డివిజన్‌లో తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి ఎక్కువగా ఉన్నదని తెలిసి ఈ రక్తదాన శిబిరం నిర్వహించబడుతున్నదని, జ్యూడిషియల్ డిపార్టుమెంట్ రక్తదాన శిబిరములను క్రమ పద్ధతిలో ముందుముందు కూడా నిర్వహించుటకు తోడ్పడుతుందని తెలిపారు. అనంతరం విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ .. తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి పుట్టుకతో సంక్రమిస్తుందని, రోగులకు ప్రతి 30 రోజులకు ఒకసారి రక్తం ఎక్కించాల్సి వస్తుందని, ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని, ముందుముందు క్రమంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తామని, ఇందుకు పోలీస్ డిపార్టుమెంట్ సహకరిస్తుందని తెలుపుతూ యువత, పట్టణ ప్రజలు పాల్గొనాలని కోరారు. అదేవిధంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలను అభినందించారు. ఈ సందర్భంగా ఐఆర్‌సీఎస్ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్. కాంతారావు మాట్లాడుతూ ... జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధిని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్‌కు ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింపజేసేందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని, దీని వలన వ్యాధి గ్రస్తులకు ఉచితంగా రూ.4000ల విలువైన మందులు, రవాణా, పౌష్టికాహారం అందించబడుననీ తెలుపుతూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు డా.ఎస్.ఎల్.కాంతారావు, జి.రాజారెడ్డి, వై. సూర్యనారాయణ, డా.ఏ.ఎస్.ఆర్.చంద్ర ప్రసాద్, డా. రామక్రిష్ణ, న్యాయవాది మాదిరెడ్డి రమణారావు, తిప్పన సిద్దులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం, ఎ.జగదీష్, పల్లంటి దేశప్ప, జి.ఎస్.శంకర్రావు, బి. వెంకటరెడ్డి, డా.వై. భాను ప్రసాద్, అలీంఖాన్, బి.వి. రమణారెడ్డి, ఆదినారాయణ, న్యాయవాదులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది, మారుతి నర్సింగ్ కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.





# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి.శివనాయక్**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం కొత్తపల్లిలోని స్థానిక ఆశ్రమ హై స్కూల్ నందు మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు, మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సదస్సులో భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఛైర్మన్ వి.శివ నాయక్ మాట్లాడుతూ ... వివిధ చట్టాల కోసం గ్రామస్తులకు, అవగాహన కల్పిస్తూ, విద్యార్థి దశనుండే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతీ ఒక్కరు చట్టాలు తెలుసుకొని బాధ్యత కలిగిన పౌరులుగా ఉండాలని తెలిపారు. ఉచిత న్యాయ సహాయం అందించడమే లీగల్ సర్వీసెస్ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. అనంతరం జరిగిన మెడికల్ క్యాంపులో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ పుల్లారెడ్డి, డాక్టర్ రుక్మాకర్ రెడ్డి, నర్సింగ్ సిబ్బంది డిప్యూటీ డిఎమ్‌హెచ్‌ఓ ఆదేశాల మేరకు పాల్గొని, రోగులను పరీక్షించి మెజిస్ట్రేట్ శివ నాయక్‌తో మందులు పంపిణీ చేసారు. గ్రామస్తులకు బిస్కెట్ ప్యాకెట్స్, అరటిపండ్లు, బ్రెడ్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం బార్ అసోసియన్ అధ్యక్షులు కోట దేవదానం, న్యాయవాదులు రావి రామ్ మోహన్ రావు, పేరాల వెంకటేశ్వర్లు, పేరాల నాగరాజు, పామరాజు తిరుమలరావు, సాధనపల్లి సతీష్, యు.గౌతమ్, పులుసు తరుణి, కొత్త మల్లేష్, వి.సురేష్, రమేష్, దుమ్ముగూడెం సి.ఐ అశోక్, మండల్ లీగల్ సర్వీసెస్ సిబ్బంది ఉబ్బల రమేష్, పోలీస్ సిబ్బంది, కొత్తపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.







# కాళేశ్వరం ప్రాజెక్టుపై కమీషన్ వేయడం అవివేకం

**-సుప్రీంకోర్టు తేల్చిచెప్పినా వినకపోవడం విడ్డూరం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లో విఫలమైన తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాని దేశానికే ధాన్యాగారముగా నిలిచేలా చేసి ప్రపంచములోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టు అయిన కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి ఎడారిగా అనేక దశాబ్దాలుగా ఉన్న తెలంగాణాను జల సెలయేరులు పారించే విధంగా పాలన సాగించిన కేసీఆర్‌పైన అడ్డగోలు కమిషన్ల పేరుతోటి ఆయనను అభాసు పాలు చేయాలని చూస్తే ఈ ప్రభుత్వమే ప్రజలముందు దోషిగా నిలబడే రోజులు వొస్తాయని, కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు జీవనాడిగా ఉన్నదని బీఆర్‌ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ లీగల్ అడ్వయిజర్ కొత్త మల్లేశ్వరావు ఒక ప్రకటనలో కాళేశ్వరం ప్రాజెక్టు పై వేసిన కమిషన్‌ను తప్పుపట్టారు. అసలు కాళేశ్వరం ప్రాజెక్టుకు అయిన ఖర్చు ఎంతో సరైన లెక్కలు కూడా తెలవని, లక్ష కోట్ల అవినీతి జరిగుతుందని తప్పుడు మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, కాళేశ్వరం ఖర్చు తొంభై వేల కోట్ల రూపాయల్లో అయిందని, గత ప్రభుత్వం లెక్కలతో సహా చెప్పినప్పటికి ఈ ప్రభుత్వం రోజుకో మాటచెపుతూ ఉన్నదని దుయ్యబట్టారు. ఈ ప్రాజెక్టు పై సుప్రీం కోర్టులో వేసిన పిటిషన్‌కు జస్టిస్ సతీష్ చంద్ర, జస్టిస్ నాగరత్నంతో కూడిన ధర్మాసనం ఇట్ల అంటి కేసులు వేసి న్యాయస్థానాల అమూల్యమైన సమయాన్ని దుర్వినియోగం చేయవొద్దని వాదులకి తేల్చి చెప్పినప్పటికు ఈ ప్రభుత్వం మళ్ళీ కమిషన్ వేసిందంటే వారికి న్యాయస్థానాలపై ఎంత అవగాహన ఉందో అర్థం అవుతుందని అన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ కమిటీ ఎన్నిక

**-అధ్యక్ష, కార్యదర్శులుగా సతీష్, నిరంజన్**

**చర్ల, ప్రభాతవార్త :**





బీఆర్ఎస్ పార్టీ చర్ల మండల కార్యాలయంలో జరిగిన యూత్ సమావేశంలో కన్వీనర్ దొడ్డి తాతరావు, కో. కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్‌ల ఆధ్వర్యంలో మండల యూత్ కమిటీని, బిసి సెల్ కార్యదర్శిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల యూత్ అధ్యక్షుడిగా అంబోజి సతీష్, కార్యదర్శిగా కుప్పల నిరంజన్, ఉపాధ్యక్షులుగా ఎన్నమురి సృజన్, ఉబ్బ చంటి, ముత్తవరపు ఫణి కుమార్, తాటి వెంకట్రావు, సహాయ కార్యదర్శిగా కట్టం కాన్నారావు, ఆలం బ్రమ నాయుడు, డీజే పవన్, పాయం శ్రీనివాస్, మరియు కార్యవర్గ సభ్యులుగా కారం బన్నీ ఇర్ప రాజు, తూము విజయ్, సోడి హరి కృష్ణ, పోలెబోయిన శివ, మునిగేలా సాంబ, పూజారి సతీష్, కణితి గోపి, పాగా కిషోర్, తోటపల్లి సాయి, బద్ది వాసులను ఎన్నుకున్నారు. అదేవిధంగా బీసీ సెల్ కార్యదర్శిగా కెపా గణేష్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య, మండల సీనియర్ నాయకులు సత్యనారాయణ, రాజు, సయ్యద్, అజీజ్, దినసరవు భాస్కరరెడ్డి, పంజా రాజు, డివిజన్ యువజన నాయకులు కాకి అనిల్, మరియు అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్యదర్శులు మండల నాయకులు పాల్గొన్నారు.




# డబల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించిన ఎమ్మెల్యే డా. తెల్లం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీలో లబ్ధిదారులకు నూతనంగా ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను శనివారం స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సందర్శించారు. ఇండ్లు ఎలా ఉన్నాయని అక్కడ నివసిస్తున్నటువంటి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కావాల్సి న సదుపాయాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా సదరు ఇండ్లలో ఉంటున్న వారు హర్షం వ్యక్తం చేసి అన్ని సదుపాయాలు అందుతున్నాయని వ్యక్తం పరిచారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు నల్లమల్ల గిరి ప్రసాద్

**భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :**



కమ్యూనిస్టు యోధుడు కష్టజీవుల మనిషి నల్లమల్ల గిరిప్రసాద్ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో నల్లమలగిరి ప్రసాద్ 29వ వర్ధంతి సీనియర్ నాయకులు వాతాడి దుర్గా రావు అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నమ్మిన సిద్ధాంతం కోసం కడదాకా పోరాడిన ఆయన పేద ప్రజల కష్టాలను చూసి చలించి ఉన్నత విద్యను సైతం పక్కనపెట్టి ఎర్ర జెండాను భుజాన ఎత్తుకున్నారని చెప్పారు. సాధారణ కమ్యూనిస్టుగా మొదలైన ఆయన ప్రస్థానం అగ్ర స్థానానికి చేరుకుందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట దళ కమాండర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా పనిచేశారన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం కంకణం కట్టుకున్న ఆయన పాల్వంచ ప్రాంతంలో వేలాది ఎకరాల భూములను గిరిజనులకు పంపిణీ చేశారు. ఖమ్మం శాసనసభ సభ్యునిగా ఎన్నికైన ఆయన తన హయాంలో ప్రజలకు ఎనలేని సేవలు చేశారు. సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా పలు హోదాల్లో పనిచేసిన ఆయన అనునిత్యం ప్రజలకు సేవ చేసేందుకు పరితపించేవారు. నేటితరం యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ నాయుడు, ఏపూరి వెంకటేశ్వరరావు, మీసాల భాస్కరరావు, మా రెడ్డి శివాజీ, మహేష్, సీతా రామరాజు, కంభం మెట్టు శ్రీనివాస్, రామారావు, వెంకన్న, శివ, సాయి శివ, కుమారి, చంటి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని విద్యుత్ శాఖ సబ్ డివిజన్ పరిధిలో గల గాంధీ పార్కు నందు శనివారం విద్యుత్ శాఖ సిబ్బంది క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. పార్కు నందు పిచ్చి చెట్లను తీసేసి పండ్లు, పూల మొక్కలను నాటారు. నాటిన మొక్కలను రక్షణ కవచాలు ఏర్పాటు చేసి నీరు పోస్తే ఆగేందుకు వీలుగా గాడీలు కొట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డీఈ జీవన్‌కుమార్ మాట్లాడుతూ ... సిబ్బంది అందరూ కూడా ఇలా ప్రతి శనివారం క్లీన్ అండ్ క్రీన్ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ వేణు, ఏఈలు రాజారావు, రోహిణి, జ్యోతి, రాజ్‌కుమార్, షాబీర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

## - జిల్లా బాక్సింగ్ ప్యాట్రాన్ యెర్రా కామేష్

**కొత్తగూడెం టౌన్, మే 24 - ప్రభాతవార్త:**




కొత్తగూడెం క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని సీనియర్ బాక్సర్,జిల్లా బాక్సింగ్ ప్యాట్రాన్ యెర్రా కామేష్ అన్నారు.మంచిర్యాలలో శనివారం నుండి ప్రారంభమైన టైసన్ కప్ ఓపెన్ స్టేట్ బాక్సింగ్ పోటీలలో భాగంగా బౌట్ పోటీలను ప్రారంభించారు.ఈ సంధర్బంగా కామేష్ మాట్లాడుతూ ప్రతీ పోటీల్లో గెలుపు ఓటములు సహజమని గెలుపొందిన వారు ఇంకా శ్రమిస్తూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలని,ఓటమి చెందిన వారు మరింత సాధన చేసి భవిష్యత్ లో గెలుపొందుటకు కృషి చేయాలన్నారు.యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్రస్తుత తరుణంలో బాక్సింగ్ పోటీలను నిర్వహించడం ఆషామాషీ విషయం కాదని బాక్సింగ్ పోటీలను నిర్వహిస్తున్న వారిని అభినందించారు.బాక్సింగ్ పోటీలు విజయవంతం కావాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ అసోసియేషన్ వారు యెర్రా కామేష్ ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎల్లయ్య బండారి, సర్వేశ్, వినయ్, బాబీ, సోనూ తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ నేషనల్ బ్యాంకును ప్రారంభించిన సింగరేణి సీఎండీ బలరాం

**కొత్తగూడెం, మే 24 - ప్రభాతవార్త:**



కొత్తగూడెంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారి మొదటి బ్రాంచ్‌ను ముఖ్య అతిథిగా సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ డిప్యూటీ జీఎం, సికింద్రాబాద్ సర్కిల్ హెడ్ సుజిత్ కుమార్ ఝా, సింగరేణి జీఎం(పర్సనల్) వెల్ఫేర్, సీఎస్ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్, జి ఎం (సెక్యూరిటీ) లక్ష్మీనారాయణ, ఏ జి ఎం (పర్సనల్) రాజేంద్రప్రసాద్, డి జి ఎం (పర్సనల్) ముకుంద సత్యనారాయణ, డి వై పి.ఎం బి. సుశీల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ... ఈ బ్యాంకు ద్వారా కొత్తగూడెంలోని పలు పరిశ్రమలకు, ప్రజలకు ఎన్నో రకాలుగా సేవలు అందించడం, అంతేకాకుండా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ద్వారా సింగరేణి సంస్థలోని కార్మికులకు ఒక కోటి 25 లక్షలు ప్రమాద భీమా, కాంట్రాక్టు కార్మికులకు రూ.40 లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కార్మికులకు ఈ బ్యాంక్ ద్వారా ఉత్తమ సేవలు అందించాలని బ్యాంకు ఉన్నతాధికారులను సిబ్బందిని కోరారు.

# కమ్యూనిస్టు ఉద్యమ ధృవతార గిరిప్రసాద్

## - తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలిచిన ధీశాలి నల్లమల
## - లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనుడు
## - నేటి తరం కమ్యూనిస్టులకు గిరిప్రసాద్ ఆదర్శం
## - నివాళులర్పించిన సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా



**కొత్తగూడెం, మే 24 - ప్రభాతవార్త:**

కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కులకోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని, భూపోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనతగిరిప్రసాదుకు దక్కుతుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి శనివారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత గిరిప్రసాద్ చిత్రపఠానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ అప్పటి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ ధృవతారగా వెలుగొందిన గిరిప్రసాద్ జీవితం, ఆయన చేసిన త్యాగం నేటి తరం కార్యకర్తలకు, నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. నిజాం నిరంకుశపాలనకు వ్యతిరేఖంగా ఆంధ్ర మహాసభ సాగించిన ఉద్యమం గురించి అద్యయనం చేసి ఉన్నత విద్యను, ఆస్తులను సైతం వదిలివేసి ఉద్యమబాట పట్టిన నల్లమల సాయుధ పోరాటాన్ని బలోపేతం చేశాడని కొనియాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి రాజ్యసభ సభ్యుడిగా పనిచేసిన గిరిప్రసాద్ జిల్లా అభివృద్ధికి, పేదల సంక్షేమంకోసం నిరంతరం కృషి చేయాడన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలను నడిపించడంలో కీలకపాత్ర పోషించిన గిరిప్రసాద్ లేని లోటును పరిపూర్త చేయాల్సిన భాద్యత అందరిపై ఉందన్నారు. ఆయన చూపిన పోరాట మార్గంలో పయనిస్తూ నమ్మిన సిద్ధాంతాలను నెరవేర్చినప్పుడే నిజమైన నివాళి అర్పించిన వాళ్లమవుతామని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యులు కొరిమి రాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరాస్వామి, భూక్యా శ్రీనివాస్, కేశవరావు, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం

## - వెల్ఫేర్ ఆఫీసర్లు, అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

**రుద్రంపూర్, మే 24 - ప్రభాతవార్త:**



బిసి అండ్ ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ బ్రాంచ్ కార్యదర్శి సకినాల సమ్మయ్య అధ్యక్షతన రుద్రంపూర్ సీఈఆర్ క్లబ్‌లో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు అమెరిశెట్టి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమేష్, లైసనింగ్ ఆఫీసర్ శ్రీధర్ గారు పాల్గొన్నారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి అధ్యక్షులు అమెరిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణి లో అధికంగా 57 శాతం బీసీ మరియు ఓబీసీ కార్మికులు ఏ ఉన్నారు అని వివరించారు కానీ మనకి రావాల్సిన ప్రమోషన్స్ లో ఆర్‌వోఆర్ పద్ధతిని ఇంకా మేనేజ్మెంట్ అమలు చేయడం లేదు అని అన్నారు. కానీ ఇప్పుడు ఎంతో కష్టపడి మేనేజ్మెంట్ పై ఒత్తిడీ తెచ్చి 11 ఏరియాలలో లైసనింగ్ ఆఫీసర్స్ నీ సాధించుకున్నాం ఇదీ మంచి శుభపరిణామం అని అన్నారు . ఇక బీసీ, ఓబీసీ ఉద్యోగాలకు ఎక్కడ అన్యాయం జరిగిన మనకి ప్రతి ఏరియాలో బ్రాంచ్ కమిటీ, లైసనింగ్ ఆఫీసర్ ఉంటారూ అని వాళ్ళను సంప్రదిండి బీసీ, ఓబీసీ ఉంద్యోగులు వారి సమస్యను విన్నవించుకుంటే ఆ సమస్యను పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తారు అని తెలిపారు. అంతేకాకుండా బీసీ, ఓబీసీ ఉద్యోగాలు అందరూ కలిసి కట్టుగా ముందుకు వచ్చి యాక్టివ్‌గా అసోసియేషన్ కోసం పని చెయ్యాలి అని కోరారు తద్వారా మనకి రావాల్సిన హక్కులు ఇంకా చాలా ఉన్నాయి అని వాటిని పోరాడి సాధించుకుందాం అని తెలిపారు. అనంతరం అధ్యక్ష,కార్యదర్శిని, లైసనింగ్ ఆఫీసర్ ను బ్రాంచ్ కమిటీ ఆధ్వర్యం లో గణంగా సన్మానించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ యెక్క సమావేశం లో వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేంద్ర, బుడిగ రాజేశ్వరరావు, వల్లల సాంబయ్యా, లిక్కి చంద్రశేఖర్ ప్రకాశ్ ,సాంబమూర్తి, సందబో యిన శ్రీనివాస్, నాగేశ్వరరావు, కమల్,అశోక్, కోల హరీష్, ప్రభాకర్,ని. శ్రీనివాస్,, సమ్మయ్య,. నవీన్,మల్లికార్జున,రాంబాబు,లీ, శ్రీనివాస్ ,కృష్ణ,సదానెందం, నరసింహారావు,అది రాజేందర్,మహేష్, కుసానా నరేందర్, రాజేష్, గోపూ కుమార్, తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# తెస ఆధ్వర్యంలో ఘనంగా వడ్రంగి దినోత్సవం..

**కొత్తగూడెం టౌన్, మే 24 - ప్రభాతవార్త:**




భద్రాద్రి కొత్తగూడెంభద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో శనివారం తెస సంస్థ ఆధ్వర్యంలో కార్పెంటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లాలో ఉన్నటువంటి కార్పెంటర్స్ కు వృత్తి నైపుణ్యతను పెంచేందుకు కావలసిన శిక్షణ , సలహాలు సూచనలు ను తెస సంస్థ ద్వారా అందించనున్నట్లు సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ వై జనార్ధన్ రెడ్డి తెలిపారు. తెస సంస్థ ద్వారా తెస సలాం అనే కార్యక్రమాన్ని కార్పెంటర్స్ కు అంకితం చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతినెల వివిధ ప్రాంతాల్లో ఇలాంటి కార్పెంటర్ సమావేశాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.తెస సలాం అనే నినాదంతో కార్పెంటర్లను గౌరవించేందుకు సంస్థ ఈ కార్యక్రమం చేపట్టిందని వివరించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ యాక్షన్ తెస, భారతదేశం యొక్క నెం.1 ప్యానెల్ పరిశ్రమ సంస్థ 'తెసా సలాం' అనే నినాదాన్ని కార్పెంటర్స్ కి అంకితం చేయాలని మరియు ఈ కార్యక్రమానికి కొనసాగింపుగా ప్రతి నెల కార్పెంటర్స్ సమావేశాలని నిర్వహించాలని సంస్థ నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్షన్ టెసా కంపెనీ అధికారిక పంపిణీదారు రాజేశ్వర్ ఎంటర్ ప్రైజస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గణేష్ చౌదరి,కార్పెంటర్ సమాజంలోని ప్రముఖులు మరియు సంస్థ ఏరియా సేల్స్ మేనేజర్ దేవులపల్లి నాగార్జున రెడ్డి గారు పాల్గొన్నారు. యాక్షన్ తెసా మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ అగర్వాల్ కార్పెంటర్స్ పట్ల తన ప్రగాఢమైన అభిమానాన్ని వ్యక్తం చేస్తూ ఈ వార్షిక కార్యక్రమం తో మా చిరకాల స్వప్నం నిజమైంది. ఇంజనీరింగ్ చెక్క పరిశ్రమకు వడ్రంగులు వెన్నెముక అని, వారి నైపుణ్యాలు మరియు సృజనాత్మకతను గొప్ప స్థాయిలో జరుపుకోవాలని ఆయన నొక్కి చెప్పారు.కార్పెంటర్స్ దినోత్సవాన్ని మరింత అర్థవంతంగా నిర్వహించేందుకు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నానని, భవిష్యత్ సంవత్సరాల్లో వేడుకలను మరింత విస్తృతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అజయ్ అగర్వాల్ వీడియో సందేశం ద్వారా వెల్లడించారు. ఈ సంవత్సరం ఈవెంట్ యొక్క ప్రాముఖ్యతను జోడిస్తూ, యాక్షన్ గినిలీతి తన సరికొత్త నివాళి, గినిలీతి సలామ్ పేరుతో ఒక వీడియోను విడుదల చెయ్యడం జరిగింది. ఈ కృతజ్ఞతా సందేశం దేశవ్యాప్తంగా ఉన్న వడ్రంగులకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం లక్కీ డీప్ ద్వారా పదిమంది కార్పెంటర్లకు బహుమతులు అందించడమే కాకుండా పలువురికి సన్మానం కార్యక్రమం నిర్వహించి, విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్పెంటర్లు పాల్గొన్నారు.



# వృత్యంతర శిక్షణా తరగతులను సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు

పాల్వంచ టౌన్, మే 24 – ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలోని కొమ్ముగూడెం ఉన్నత పాఠశాలలో శనివారం జరుగుతున్న భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు విజయలక్ష్మీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,... ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాల ఆధారంగా, జూన్ 12 నుంచి మొదలవుతున్న నూతన విద్యా సంవత్సరంలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిని కూడా విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, విద్యార్థుల కోసం నిరంతరం సబ్జెక్టు పట్ల అవగాహనను పెంపొందించుకోవలసిన బాధ్యత ఉంటుందని అన్నారు. ఈ శిక్షణలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఉపాధ్యాయుల ద్వారా వినడం సంతోషకరంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు ఇవ్వబోతున్న యూనిఫామ్ స్టిచ్చింగ్ ను పరిశీలించేందుకు పాలవంచలోని నెహ్రూ నగర్ నందు నిర్వహిస్తున్న స్టిచ్చింగ్ సెంటర్ ను సందర్శించినారు. ఈ సందర్భంగా టైలర్ లను ఉద్దేశించి మాట్లాడుతూ, జూన్ 12 నాటికి ఒక జత యూనిఫామ్ ను సిద్ధం చేసి విద్యార్థులకు ఇచ్చేందుకు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని టైలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్.కె సైదులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సీపీఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా గిరి ప్రసాద్ 29వ వర్ధంతి

పాల్వంచ టౌన్, మే 24 – ప్రభాతవార్త:

కార్మిక, కర్షక, పేద ప్రజల హక్కులకోసం నిరంతరం పోరాడిన నల్లమల గిరిప్రసాద్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా మిగిలిపోయాడని, భూపోరాటాలకు నాయకత్వం వహించి లక్షలాది ఎకరాలను పేదలకు పంచిన ఘనత గిరిప్రసాద్ కు దక్కుతుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు సిపిఐ మాజీ జాతీయ ఉప ప్రధాన కార్యదర్శి, మాజీ రాజ్యసభ సభ్యులు నల్లమల గిరిప్రసాద్ 29వ వర్ధంతి శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ఘనంగా నిర్వహించారు. తొలుత గిరిప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనం పాటించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అప్పటి ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ ధృవతారగా వెలుగొందిన గిరిప్రసాద్ జీవితం, ఆయన చేసిన త్యాగం నేటి తరం కార్యకర్తలకు, నాయకులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, వీ పద్మజ, గుండాల నాగరాజు, ప్రజాసంఘాల నాయకులు చెన్నయ్య, అన్నరావు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, శనగరపు శ్రీను, నరహరి నాగేశ్వరరావు, మనేం వెంకన్న, నిమ్మల రాంబాబు, రామాచారి, బీబీ సత్యనారాయణ, కరీం, ఖాసీం, బిల్లా రంగయ్య, కృష్ణ, భీమా నాయక్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయుల వేతన సవరణ ప్రకటించాలి

పాల్వంచ టౌన్, మే 24 – ప్రభాతవార్త:

ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం పాల్వంచలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు జరుగుతున్న వృత్యంతర శిక్షణ కేంద్రంలో (మధ్యాహ్నం భోజన విరామ సమయంలో) ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఏటిఏ రాష్ట్ర కార్యదర్శి సోయం హనుమంతరావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పిఆర్సిని వెంటనే ప్రకటించాలి, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న గ్రేడ్ 2భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల అప్ గ్రేడేషన్ ప్రక్రియకు ప్రత్యేక చొరవ చూపాలని, అప్గ్రేడ్ అయిన కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలకు ఉపాధ్యాయ మరియు బోధనేతర సిబ్బంది పోస్టులు మంజూరు చేసి నియమకాలు చేపట్టాలని, దరఖాస్తు చేసిన జిపిఎఫ్ మరియు టిఎస్ జిఎల్ఐ లోన్లను క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర నాయకులు కల్లూరి బొర్రయ్య, సోయం కృష్ణ, కొమరం నారాయణ స్వామి, నాగలక్ష్మి, వర్స చంద్రశేఖర్, తెల్లం నరస్వతి, సున్నం రమేష్, పూనెం యర్రమ్మ, వజ్జ కృష్ణ మూర్తి, ఈసం కల్పన, కృష్ణ కుమారి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా రక్షణ చట్టాలపై టీచర్లకు అవగాహన

రుద్రంపూర్, మే 24 – ప్రభాతవార్త:



రుద్రంపూర్ స్కూల్ లో జరిగేటువంటి ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా మహిళల రక్షణ చట్టాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో చట్టం/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, డ్రగ్స్ ప్రభావం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి షీటీమ్ ఇన్స్పెక్టర్ రాము అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ ఇన్స్పెక్టర్ రాము మాట్లాడుతూ... ప్రతి ఒక్కరికి చట్టాల గురించి తెలిసి ఉండాలని బాల బాలికల, మహిళల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చట్టాలు చేయడం జరిగిందని తెలిపారు. పిల్లలు ప్రతిరోజు ఏం చేస్తున్నారు వారి నడవడికలో ఏమైనా మార్పు ఉంటే గమనిస్తూ ఉండాలని సూచించారు ప్రతి ఒక్కరూ నూతన చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మరియు బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చాలామందిని తెలిసినవారు ఉద్యోగస్తులు సైబర్ నేరాల బారినపడి ఎన్నో డబ్బులు పోగొట్టుకుంటున్నారని తెలిపారు ఆశ భయము అనే దృక్పథంతో సైబర్ నేరాలు జరుగుతున్నాయని వాట్సప్ కు మరియు మెయిల్స్ కు వచ్చే ఎలాంటి లింకులను ఓపెన్ చేయవద్దని మీ వ్యక్తిగత మరియు బ్యాంకు వివరాలు ఎవరికీ తెలుపవద్దని సూచించారు ముఖ్యంగా మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి అన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పదే పదే ఫోన్ చేస్తే ఆ నెంబర్ను బ్లాక్ చేయాలని సూచించారు. అనుకోకుండా ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై నిఘ ఉంచాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల ప్రవర్తనను ప్రతిరోజు గమనిస్తూ ఉండాలన్నారు డ్రగ్ రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. మహిళలు పిల్లలు ఎలాంటి వేధింపుల కైన గురయ్యే మహిళలు షీటీమ్ కు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712682131 సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, రుద్రంపూర్ స్కూల్ హెచ్ఎం, ఎంఈవో బాలాజీ, షీ టీమ్ ఇన్స్పెక్టర్ రాము, కొత్తగూడెం 2టౌన్ ఎస్సై కిషోర్, షీ టీమ్ ఎస్సై రమాదేవి, కానిస్టేబుల్ రాంబాబు, స్కూల్ టీచర్స్ తదితరులు హాజరైనారు.




# ఫారెస్ట్ నర్సరీ వాచరే... అడవిలో చెట్లను కొట్టేస్తున్నాడు....

లక్ష్మీదేవిపల్లి, మే 24 – ప్రభాతవార్త:



లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని గట్టుమల్ల ఫారెస్ట్ పరిధిలో నర్సరీ కాపల దారుడు అడవిలో చెట్లను కొట్టేస్తున్నట్లు తెలుస్తుంది. కొన్ని చెట్లను కొట్టయ్యగా మరికొన్ని వాటిని కాలపెట్టేస్తున్నాడు. ఇలా ఎందుకు చేస్తున్నాడు అంటే తన పొలం పక్కన అడవి ప్రాంతం ఉండడంతో కొద్దికొద్దిగా అడవి చెట్లను కొట్టేస్తూ తన భూమిలో అటవీ భూమిని కలుపు కుంటున్నాడు. ఇప్పటికే సుమారు ఒక ఎకరంకు పైగా అడవి చెట్లను తొలగించినట్లు కనిపిస్తుంది. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వాలు అడవిని పెంచాలని పెద్ద ఎత్తున హరితహారం లాంటి కార్యక్రమాలు చేస్తూ విధిగా మొక్కలు నాటుతుంటే ఇక్కడ ఫారెస్ట్ వాచరే అడవిలోని పచ్చని చెట్లపై గొడ్డలి వేటు వేస్తున్నాడు. సంబంధిత ఫారెస్ట్ ఉన్నంత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# తరగతి గదిలో ఫోన్ కనబడితే కఠిన చర్యలు

## - ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

చంద్రుగొండ ప్రభాతవార్త :

తరగతి గదిలో ఉపాధ్యాయులు సెల్ ఫోన్లు ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు . చంద్రుగొండలో ఉపాధ్యాయులకు జరుగుతున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొని మాట్లాడినారు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని అన్నారు . ప్రతి విద్యార్థికి కనీస సామర్థ్యాలు చదవడం రాయడం వచ్చే విధంగా తీర్చిదిద్దాలని తరగతి గదిలో విద్యార్థికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించవలసిన బాధ్యత ఉపాధ్యాయుడిపై ఉందని ప్రతి ఉపాధ్యాయులు తరగతి గదికే కాకుండా విద్యార్థుల తల్లిదండ్రులతో కూడా మమేకమవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్ద వలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనది అని తెలియజేసినారు. విద్యార్థుల నడవడికను ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఇక్కడ నేర్చుకున్న ప్రతి విషయాన్ని విద్యార్థికి చేరేలా చూడవలసిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని పాఠశాలకి కావలసిన మౌలిక సదుపాయాలు ఏమైనా ఉంటే రాతపూర్వకంగా తెలియజేసినట్లయితే వాటికి ఏర్పాటు చేసే బాధ్యత నేను తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమం అనంతరం ఉపాధ్యాయ లు ఎమ్మెల్యే ను శాలువా తో సన్మానించినారు. అనంతరం స్థానిక రైతు వేదికలో పలువురికి సీఎం సహాయనిధి నుండి చెక్కులను అందజేసి అదేవిధంగా రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు రైతులకు ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరించినారు . ఈ కార్యక్రమంలోని ఎంఈఓ సత్యనారాయణ తాసిల్దార్ సంధ్యారాణి మండల కాంగ్రెస్ నాయకులు బొజ్జ నాయక్ సారేపల్లి శేఖర్ తుమ్మలపల్లి సురేష్ నల్లమోతు రమణారావు కేశబోయిన నరసింహారావు ఉపతల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే

**- విద్యా కమిషన్ ఇచ్చిన రిపోర్ట్‌పై విస్తృతంగా చర్చించాలి**

**- యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు**



**మధిర మే 24 ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. మధిర లోని సిపిఎస్ ఉన్నత పాఠశాల నందు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా తరగతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, వేసవి సెలవులను శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి దోహదం చేస్తాయని అన్నారు. 2025 26 విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక స్థాయిలో నర్సరీ మరియు కేజీ తరగతులను ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా పాఠశాలలను విలీనం చేసే ఆలోచన మానుకొని ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడం కొరకు ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వం చేపట్టబోయే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 25 నుండి 31 వ తారీకు వరకు జరిగే ఎన్రోల్మెంట్ జీపు జాతాలు ఉపాధ్యాయులు పాల్గొని ఎన్రోల్మెంట్కు కృషి చేయవలసిందిగా పిలుపునిచ్చారు. పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని, డీఎస్సీ 2024 ద్వారా నియామకం అయినటువంటి ఉపాధ్యాయులకు నియామక తేదీని నవంబర్ 10 గా ఆర్థిక శాఖ నుంచి ఉత్తర్వులు ఇప్పించాలని, 2008 డీఎస్సీ కాంట్రాక్టు ఉపాధ్యాయులకు వెంటనే వేతనాలు చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్స్ ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల బిల్స్ అన్నింటి కూడా క్లియర్ చేసి ఉద్యోగ ఫ్రెండ్లీ ప్రభుత్వంగా పేరు నిలుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు శ్రీనివాసరావు, నారపోగు సుధాకర్ మండల అధ్యక్షులు బండారు నాగరాజు, మహిళ ఉపాధ్యక్షురాలు కాజా సునీత, కోశాధికారి బైర్ల చెన్నయ్య, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ మల్ల రాజు, మండల కార్యదర్శులు ఊట్ల కొండలరావు, కూరపాటి రమేష్, ఎండి రఫీ, బొబ్బిలిపాటి రమేష్, దారిశెట్టి మహేంద్ర కుమార్, సంగు కృష్ణ ఆంజనేయులు, డేవిడ్ రాజు, పోతినేని రాజేష్, గోపీచంద్, అర్జున్, గుర్రాల జనార్దన్ రెడ్డి, జగన్నాథం, పఠాన్ బాజీ ఖాన్, పిట్టల రాము, పెంటి రాంబాబు, సంతోష్ కుమార్, త్రినేత్ర, రెహమాన్. ఆనంద్ సునీల్ కుమార్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.




## ఆదర్శ కమ్యూనిస్టు నల్లమ

**- ఘనంగా నల్లమల గిరిప్రసాద్ వర్ధంతి వేడుకలు**

**మధిర మే 24 ప్రభాతవార్త :**



నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకూ పోరాడిన మహా నాయకుడు నల్లమల గిరిప్రసాద్ కమ్యూనిస్టులకు ఆదర్శప్రాయుడని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులుబెజవాడ రవి అన్నారు. సిపిఐ మధిర మండల సమితి ఆధ్వర్యంలో నల్లమల గిరిప్రసాద్ 29 వ వర్ధంతిని శనివారం మండల పరిధిలోని ఆయన స్వగ్రామం తొండ లగోపారం లో ఘనంగా నిర్వహించారు. ముందుగా గిరిప్రసాద్ గారి స్థూపం వద్దనున్న సిపిఐ పతాకాన్ని బెజవాడ రవి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. కమ్యూనిస్టు సిద్ధాంతం కోసం పాటుపడిన మహా నాయకుడు మార్గం నేటి యువతకు ఆదర్శనీయమని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లాసమితి సభ్యులు ఎం ఏ రహీమ్, పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, మడుపల్లి లక్ష్మణ్, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, మల్లారం శాఖ కార్యదర్శి పరుచూరి రాము, సహాయకార్యదర్శులు గరిడేపల్లి వెంకటేశ్వరరావు, మడుపల్లి శాఖ సహాయకార్యదర్శి అన్నవరపు సత్యన్నారాయణ తొండ లగోపారం గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# పిల్లల నమోదు పెంపు కోసం ప్రచార జాత నిర్వహణ

**- పెండింగ్ బిల్స్‌ను తక్షణమే చెల్లించాలి: టీయుటీఎఫ్**



**బోనకల్, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. రావినూతల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణా తరగతులను మధ్యాహ్న భోజన విరామ సమయంలో సందర్శించి ఉపాధ్యాయులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులలో శిక్షణా తరగతులు నిర్వహించడం అభినందనీయమని, ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి దోహదం చేస్తాయని అన్నారు. 2025 26 విద్యా సంవత్సరం నుండి ప్రాథమిక స్థాయిలో నర్సరీ మరియు కేజీ తరగతులను ప్రారంభించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంచడం కొరకు ప్రయత్నాలు చేయాలని ప్రభుత్వం చేపట్టబోయే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా గిళీగీగినీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఈనెల 26 నుండి జూన్ 5 వ తేదీ వరకు జరిగే ఎన్రోల్మెంట్ జీపు జాతాలలో ఉపాధ్యాయులు పాల్గొని నమోదు పెంపుదలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను, పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్స్, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుల బిల్స్ అన్నింటిని కూడా క్లియర్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, డి. శ్రీనివాస్, నారపోగు.సుధాకర్, చిన్న రంగారావు, సద్దా బాబు, జల్లా కోటయ్య, ఎన్ వెంకటేశ్వర్లు, ఉయ్యాల రామారావు, కే. సురేష్, పి. నరసింహారావు, నరేంద్ర, కే సురేష్, కే. నిర్మల, కే పద్మావతి, యు.గంగాభవాని సింహ, సానం ప్రసాద్, కే.శ్రీనివాసరావు, బానోతు వెంకన్న, ఎం.లవకుశ, ఉషా కిరణ్, అరుణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## బోధన నైపుణ్యాతను విద్యార్థుల్లో నింపాలి

**- పాఠశాలలో విద్యార్థులు నమోదు పెరగాలి...**

**- ఉపాధ్యాయుల శిక్షణలో ఎంఈఓ వెల్లడి**

**చింతకాని ప్రభాతవార్త మే 24 :**



ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న బోధన నైపుణ్యతను తరగతి గదుల్లో వినియోగించి విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంచాలని ఎంఈఓ సలాది రామారావు పేర్కొన్నారు మండలంలోని ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ నేటితో ముగిసినది ఈ సందర్భంగా ఎంఈఓ రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు పెరగాలని దీనికి గాను బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలన్నారు విద్యార్థుల తల్లిదండ్రులను గ్రామ పెద్దలతో మాట్లాడి విద్యార్థుల నమోదుకు కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ తోటకూరి శ్రీనివాసరావు, కే జయకర్, సిహెచ్ వాసు ,టి కృష్ణారావు ,సోనిమియా, ప్రీతం ,ప్రేమ్ కుమార్, నోబెల్, సిహెచ్ వెంకటేశ్వరరావు ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లు తదితరులు పాల్గొన్నారు

# ముగిసిన ఐదు రోజుల ఉపాధ్యాయుల శిక్షణ

**- మండల టాపర్‌ను సన్మానించిన ఎంఈఓ**

**కారేపల్లి మే 24 ప్రభాతవార్త :**






భాషా గణిత కనీస సామర్థ్యాల సాధన కార్యక్రమం లో భాగంగా ఇన్ సర్వీస్ లో ఉన్న 125 మంది ఉపాధ్యాయుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా పదవ తరగతి యందు మండల టాపర్ గా నిలిచిన మాదారం జె డి ఏవి పాఠశాలకు చెందిన చాగంటి సాయి మన్వితను ఎంఈఓ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మోడల్ స్కూల్ యందు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జయరాజు కోర్స్ డైరెక్టర్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమంలో బోధించిన అంశాలను పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థుల కనీస సామర్థ్యాలు సాధింపజేసేలా ఉండాలి అన్నారు. తరగతి గదుల్లో విద్యార్థులకు గుణాత్మకమైన బోధన అందివ్వాలి అన్నారు. నేడు విద్యార్థులకు పోటీ పరీక్షల్లో తమ ప్రతిభ పాటలను చూపే క్రమంలో ఉపాధ్యాయులు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు ప్రక్రియ అధికంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఉన్న వనరులను వినియోగించుకొని ముందుకు సాగాలని కోరారు. వేసవి సెలవులోనే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి సంసిద్ధత చేయడం కోసం జిల్లా స్థాయిలో మండలం నుండి ఎనిమిది మంది మండల రిసోర్స్ పర్సన్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ తీసుకున్న మండల రిసోర్స్ పర్సన్స్ మండలంలో పనిచేస్తున్న సుమారు 120 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఇచ్చినట్టు తెలిపారు. మండల రిసోర్స్ పర్సన్స్ బి శ్యామ్ లాల్, ఎల్ లక్ష్మణ్, బి శ్రీను బి రామకోటి ఎండి జాకీర్ బాబా కే బాలాజీ ,మోహన్ బి వీరన్న వ్యవహరించినట్లు తెలిపారు.

# ప్రణాళికాబద్ధంగా యువతకు ఉపాధి కల్పన చర్యలు

**-80కు పైగా కంపెనీల్లో 5వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా మెగా జాబ్‌మేళా నిర్వహణ**
**-రూ.100కోట్లతో వైరా ప్రాంతానికి సాగునీరు అందించేలా రాజీవ్‌కెనాల్ పూర్తిచేసాం**
**-రూ.9వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం క్రింద స్వయం ఉపాధి ప్రోత్సాహం**
**-డిప్యూటి సిఎం భట్టివిక్రమార్క మల్లు**



**వైరా,మే24,ప్రభాతవార్త:** వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాబ్‌మేళాకు హాజరైన డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క యువతకు ఉపాధి కల్పనకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకఉంటున్నామని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క మల్లు అన్నారు. 5వేలకు పైగా నిరుద్యోగులకు ఉపాధి కల్పించే లక్ష్యంతో వైరా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్‌మేళాను రాష్ట్ర డిప్యూటీ సిఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టివిక్రమార్క మల్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క మాట్లాడుతూ ఉద్యోగ మేళాలలో 80కు పైగా కంపెనీలు పాల్గొని, 5వేల మందికి పైగా ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ ప్రతినిధులు ముందుకు వచ్చారని, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అన్ని మార్గాలు అన్వేషించి అమలు చేస్తున్నామని అన్నారు. రాజకీయాలకు అతీతంగా మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని, దీనిని అందరూ వినియోగించుకోవాలని డిప్యూటీ సిఎం తెలిపారు. యువత వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని, చిన్న ఉద్యోగం అయినా ముందు జాయిన్ కావాలని ప్రతి నిముషం విలువైందని, ఉద్యోగం చేస్తూ కూడా యువత తమ అభివృద్ధి లక్ష్యాల సాధన కోసం ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉండాలని డిప్యూటీ సిఎం సూచించారు. యువత అనేక ఆశలతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొందని, కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు గ్రూప్1 పరీక్షలు నిర్వహించలేకపోయారని, యువతకు ఉపాధి అవకాశాలు చూపించడంలో వైఫల్యం చెందారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ప్రక్షాళన చేశామని, యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా చర్యలు తీసుకోవాలని చిత్తవుద్ధితో కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ మొదటి సంవత్సరంలోనే 56వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూప్1, గ్రూప్2 పరీక్షలు విజయవంతంగా నిర్వహించామని అన్నారు. పట్టణాల్లో మెగా జాబ్‌మేళాను నిర్వహిస్తూ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు 9వేల కోట్ల పెట్టుబడితో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్2నాడు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నామని అన్నారు. వైరా శాసనసభ నియోజకవర్గ పరిధిలో మెగాజాబ్‌మేళా కార్యక్రమంలో 8వేలకు పైగా యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వీరిలో చాలా మందికి నేడు ఉపాధి లభిస్తుందని అన్నారు. వైరా నియోజకవర్గ పరిసరాల్లో ఉన్న నాగార్జునసాగర్ కాల్వ, వైరా చెరువు, ఇతర చెరువులకు సంవృద్ధిగా నీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద ప్రత్యేకంగా రాజీవ్ కెనాల్‌ను రూ.100కోట్లతో పూరినత చేశామని అన్నారు. వైరా చెరువు కాల్వల పునరుద్దరణ కోసం రూ.44కోట్లు మంజూరు చేశామని అన్నారు. చిన్ననీటి బొట్టు వదలకుండా రైతుల పొలాలకు సాగునీరు మళ్లించేలా చర్యలు చేపట్టామని డిప్యూటీ సిఎం తెలిపారు. రైతులకు దాదాపు రూ.21వేలకోట్లతో రూ.2లక్షలు రుణమాఫి పూర్తి చేశామని, రైతు భరోసా క్రింద రూ.18వేల కోట్లు బడ్జెట్‌లో పెట్టామని అన్నారు. పంట భీమా అమలు చర్యలు తీసుకుంటున్నామని, సన్న వడ్లకు రూ.500లు బోనస్ అందించామని, డ్రిప్ ఇరిగేషన్‌కు సబినసడీ అమలు చేస్తున్నామని అన్నారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలకు సాగునీరు సౌకర్యం కల్పించేందుకు రూ.12వేల600కోట్లతో ఇందిరా సౌర గిరిజల వికాసం పథకం ప్రారంభించామని, ఈ పథకం క్రింద 2లక్షల10వేల ఎకరాల భూముల్లో బోర్లు, సోలార్ మోటార్, డ్రిప్ ఇరిగేషన్ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విదునయత్, రూ.500ల గ్యాస్ సిలిండర్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేదలకు రేషన్‌కార్డుల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని, ఈ సంవత్సరమే రూ.5లక్షలు విలువైన ఇందిరమ్మ ఇళ్ళు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500లు మంజూరు చేస్తామని, రాబోయే ఐదు సంవత్సరాల పాటు డ్వాక్రా సంఘాలకు లక్ష కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించనున్నామని అన్నారు. నిరుపేద విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించాలనే లక్షనయంతో వైరా నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, యువతకు అవసరమైన స్కిల్ అందించేందుకు ఐటిఐ కళాశాలలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలోవైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో సింగరేణి ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహణ చాలా సంతోషంగా ఉందని అన్నారు. జాబ్‌మేళాకు దాదాపు 8వేల మంది యువత రిజిస్ట్రేషన్ చేసుకుందని, దాదాపు 5వేల మందికి 80 కంపెనీ ఉద్యోగ అవకాశ్యాలు కల్పిస్తాయని అన్నారు. యువతకు వచ్చిన అవకాశాలను సంపూర్ణంగా వినియోగించుకోవాలని, జాబ్‌మేళాలో వచ్చిన ఉద్యోగాల్లో ఎటువంటి సమస్య వచ్చినా అవసరమైన సహకారం జిల్లా యంత్రాంగం నుంచి అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఇంటర్వ్యూలో ఎంపికైన యువతకు వివిధ కంపెనీల ఆఫర్ లెటర్‌లను డిప్యూటీ సిఎం అందజేశారు. ఈ మెగా ఉద్యోగ మేళాలో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, సింగరేణి సిఎండి బలరాం, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, సింగరేణి జనరల్ మేనేజర్ శాలోమ్ రాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# వార్తా ఎఫెక్ట్

**ముమ్మాటికీ ప్రభుత్వ రహదారియే**
**విచారణలో తేటతెల్లం చేసిన రెవెన్యూ అధికారులు**
**జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక పంపించామంటూ వెల్లడి**
**ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం**

**చింతకాని ప్రభాతవార్త మే 24 :** మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన ఓ బడా రాజకీయ నాయకుడు కోడుమూరు రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 334,335 సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ రహదారిని కబ్జా చేసుకుని నిరుపేద రైతులను నాన ఇబ్బందులకు గురిచేస్తున్న నేపథ్యంలో ఈనెల 24వ తేదీన "వార్త "జాతీయ దినపత్రికలో """ప్రభుత్వ రహదారి కబ్జా"""" అనే శీర్షికను ప్రచురించిన సంగతి తెలిసింది ...దీంతో స్పందించిన రెవెన్యూ అధికారులు కోదుమూరు రెవెన్యూ పరిధిలో 334,335 సర్వే నెంబర్లలో ఉన్న భూమినీ పూర్తి స్థాయి లో సర్వే చేసి ఇది ముమ్మాటికీ ప్రభుత్వ రహదారియేనాని కబ్జాకు గురైన మాట వాస్తవేమని విచారణలో రెవెన్యూ అధికారులు తేటతెల్లం చేశారు... ఈ ఈ నెంబర్లలో ఉన్నటువంటి రహదారి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయి నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు అందజేశామని... అధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ కూరపాటీ అనంతరాజు తెలిపారు...



శనివారం ప్రచురితమైన కథనం

# ఆర్టిఏ కమిషనర్ పి వీ శ్రీనివాసరావుకు టీజేఎఫ్ ఘన సన్మానం

**ఖమ్మం మే24, ప్రభాత వార్త :** సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ పివీ శ్రీనివాసరావు ను తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా జర్నలిస్టుల బృందం ఘనంగా సన్మానించారు. ఖమ్మం వాసి పివీ శ్రీనివాసరావుకు ఆర్టిఏ సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ గా తెలంగాణ ప్రభుత్వం నియమించిన సందర్భంగా నగరంలోని ఐఎంఏ హాల్లో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన కార్యక్రమంలో ఆయనను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... సీనియర్ జర్నలిస్ట్ గా పనిచేసిన పివీ శ్రీనివాసరావు మన ఖమ్మం వాసి కావడం సంతోషదాయకమని, విద్యార్థి దశ నుంచి అలుపెరగని పోరాటాలు నిర్వహించి అసంచలమైన దృఢ సంకల్పంతో ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ అందరి మన్ననాలు పొందిన పివీ శ్రీనివాసరావుకు ఆర్టిఐ కమిషనర్ గా ఎంపిక కావడం గర్వకారణమని అన్నారు. ఆయన పైన కష్టానికి తగిన ఫలితం లభించినట్లు అయిందని, ప్రజల శ్రేయస్సు కోసం మరింత వన్నె తేవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీజేఎఫ్ జాతీయ నాయకులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు మందులో ఉపేందర్, వనం నాగయ్య, టీఎస్ చక్రవర్తి, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు , నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు యల్లమందల జగదీష్, కర్రిషా అశోక్, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, జిల్లా నాయకులు రామారావు, పొన్నెబోయిన పానకాలరావు, ఉల్లోజు రమేష్, మూల జీవన్ రెడ్డి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, నల్లమోతు శ్రీనివాస్, మందుల వెంకటేశ్వర్లు, యాదగిరి, ప్రజా వాక్యం వెంకటేశ్వర్లు, నరేష్, మోహన్,పి. వి. తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో పట్టుబడ్డ గంజాయి దహనం

## సీజ్ చేసిన90,706 కేజీలు నిర్వీర్యం

**క్రైమ్ ఖమ్మం మే 24 ప్రభాతవార్త :**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం పట్టుబడి నిల్వ ఉన్న గంజాయిని దహనం చేశారు, జిల్లా వ్యాప్తంగా వివిధ కేసుల్లో పట్టుబడి సీజె చేసిన 90, 706 కేజీల గంజాయిని నిర్వీర్యం చేశారు, పోలీస్ కమిషనరేట్ పరిధిలో కమిషనర్ సునీల్ దత్తు నేతృత్వంలో శాస్త్రీయ పద్ధతిలో బూడిద చేశారు, ఖమ్మం వన్ టౌన్, త్రీ టౌన్, ఖమ్మం రూరల్, ఖానాపూర్నర హవేలీ, కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలయ పాలెం, వైరా ,తల్లాడ ,సత్తుపల్లి, వి ఎం బంజర్ ,ఏన్కూరు, పోలీస్ స్టేషన్ల కు సంబంధించి, 17 కేసులు నమోదయ్యాయి, ఈ నేపద్యంలో గంజాయిఅక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్కుతరలించినట్లు అడిషనల్ డీసీపీ ఆంగోతు నరేష్ కుమార్ తెలిపారు, టాస్క్ ఫోర్స్ డిసిపి రవి పర్యవేక్షణలో గోపాలపేట సమీపంలోని ఎడబ్ల్యూఎం, కన్సల్టెన్సీ, బయో వేస్టేజ్ బర్నింగ్ ప్లాంట్లో నిలవన్న గంజాయిని దహనం చేశారు, ఈ కార్యక్రమంలో సిసిఆర్బిసిఐ స్వామి తల్లాడ ఎస్సై కొండలరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# కష్టాన్ని నమ్ముకోండి ... ఫలితం మీ వెంటే ఉంటుంది

**-మీ ప్రేమాభిమానం ఎప్పటికీ మర్చిపోను**
**-ఆర్టీఐ కమీషనర్ పివి శ్రీనివాస్**
**ఖమ్మంలో ఆర్టిఐ కమిషనర్ పివి శ్రీనివాస్‌కు ఘన సన్మానం**



ఖమ్మం, మే 24, ప్రభాత వార్త:
విద్యార్థి దశ నుండి అనేక ప్రగతిశీల ఉద్యమాలు, జీవితంలో ఆటుపోట్లు, తెలంగాణ ఉద్యమంలో ఒక జర్నలిస్టుగా పడ్డ కష్టం నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది. కష్టం ఎప్పటికైనా రుణం తీర్చుకుంటదని సమాచార హక్కు చట్టం కమిషనర్ పివి శ్రీనివాస్ తన జీవిత ఆటుపోటులను గుర్తు తెచ్చుకుని భావోద్వేగంతో ప్రసంగించారు. సమాచార హక్కు చట్టం కమీషనర్ గా నియమితులైన, సీనియర్ జర్నలిస్ట్ పివి శ్రీనివాస్ సన్మాన కార్యక్రమం శనివారం ఖమ్మం నగరంలోని ఐఎంఏ హాల్లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పివి మిత్ర బృందం ఆధ్వర్యంలో నిర్వాహకులుగా డాక్టర్ జీవి, బిచ్చాల తిరుమలరావు, ఆకుతోట ఆదినారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్ర బృందం ఏర్పాటుచేసిన అభినందన సభలో పివి శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేను జీవితంలో పడ్డ కష్టానికి నాకు వచ్చిన ఈ పదవితో స్నేహితుల సన్మానం గర్వకారణం. కానీ నాతో భౌతి కంగా విడి పోయిన వ్యక్తులు ఈరోజు ఉండు ంటే నాకంటే ఎక్కువ సంతోష పడేవారు. అందులో ముఖ్యులు నూకల నరేష్ రెడ్డి, మా అమ్మ గారు, అదేవిధంగా బుడాన్ బేగ్ ను గుర్తు చేసుకొని భావోద్వేగానికి గురై కంటనీరు పెట్టారు. అభిమానం పొందుటంలో ఉన్న తృప్తి ఏ పదవితోకానీ, డబ్బుతో కానీ వెలకట్టలేనిదన్నారు. కొంతమంది మనల్ని ఉపయోగించుకుంటారు విస్మరిస్తారు దాని గురించి వర్రీ కావాల్సిన అవసరం లేదన్నారు. కష్టపడ్డ వారికి ఫలితం ఉంటుందన్నారు. పీవీ శ్రీనివాస్ సహచరిణి సృజన మాట్లాడుతూ.. ఉద్యమం ద్వారా జీవితంలో పడ్డ కష్టాన్ని గుర్తు చేసుకుంటూ ఖమ్మం ఆడబిడ్డని అంటూ ప్రతి ఒక్కరిని పేరుతో పలకరించడంతో పాటు ఖిఆ చల్లని సముద్ర గర్భంఖి పాట పాడి తన ఉద్యమ రూపాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా పరకాల విజయ్ పివి శ్రీనివాస్ పై పాడిన పాట స్నేహితులందరినీ సంతోషపరిచింది. అదేవిధంగా పమ్మి రవి కళాకారుల బృందం తెలంగాణ పాటలతో ఉర్రూతలూగించారు. పీవీ శ్రీనివాస్ మిత్రులు, అభిమానులు, ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువాలు, పూలమాలతో పీవీ శ్రీనివాస్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా కార్యదర్శి చిర్రా రవి, టీ న్యూస్ బ్యూరో వెన్నెబొయిన సాంబశివరావు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షకార్యదర్శులు వనం వెంకటేశ్వరావు, ఏనుగు వెంకటేశ్వరావు, కవితా విద్యా సంస్థల అధినేత ఉషాకిరణ్, ప్రకృతి వైద్యులు కెవై రామచంద్రావు, ఐఎంఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, టీఎన్జీవోస్ జిల్లా నాయకులు జైపాల్, కూరపాటి రంగరాజు, కె దిలీప్, యర్రమల్ల శ్రీను, నందగిరి శ్రీను, సాగర్, ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు, పౌరహక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు విప్లవ్ కుమార్, వర్తక సంఘం జిల్లా నాయకులు మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, రైతుసంఘ నాయకులు నల్లమల వెంకటేశ్వరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, మందుల ఉపేందర్, చక్రవర్తి, జగదీష్, ఐజేయు నాయకులు వేణు, భూపాల్, చెరుకుపల్లి శ్రీనివాస్, ఆకుల గాంధి, పారా నాగేశ్వరరావు, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా ఉపాధ్యక్షులు నరేందర్, రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పమ్మి రవి, ప్రముఖ గాయకులు ఎస్.పాల్, పరకాల అజయ్, విజయ్, పుల్లారావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






## బిఆర్క్ ప్లానింగ్ ఫలితాల్లో మెరిసిన హార్వెస్ట్ విద్యార్థులు

ఖమ్మం విద్యా విభాగం మే 24, ప్రభాత వార్త:
దేశవ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఖిఆర్కిటెక్చర్ఖి , ఖిప్లానింగ్ఖి విద్యనభ్యసించుటకు ఎన్.టి.ఏ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మెయిన్స్ బిఆర్క్ , ప్లానింగ్ పరీక్షా ఫలితాల్లో తమ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఆల్ ఇండియా టాప్ ర్యాంకులు సాధించినట్లు హార్వెస్ట్ఖి గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్. పార్వతీ రెడ్డి లుతెలిపారు. వివిధ కేటగిరీల్లో తమ విద్యార్థి ఎన్.సి.హెచ్. జస్వంత్ సాయి 38వ ర్యాంకు సాధించి కళాశాల అగ్రస్థానంలో నిలిచాడన్నారు. బి.సాయిచరణ్ 50వ ర్యాంకు, బి. సంజయ్ 86వ ర్యాంకు, ఎం. నాగయశ్వంత్ 117వ ర్యాంకు, వై.సాయినేహ 128వ ర్యాంకు, బి. ప్రణీత 141వ ర్యాంకు, వేముల సాయిదీపక్ 206వ ర్యాంకు, పి. క్రిష్ సాత్విక్ 225వ ర్యాంకు, వి.శరణ్ గోపాల్ స్వామి 253వ ర్యాంకు, ఎన్.రాఘవేంద్ర నవనీత్ 302వ ర్యాంకు, కందుల రోహిత 346 ర్యాంకు, కమతం విన్య 363వ ర్యాంకులు సాధించారని వారు వివరించారు. ప్లానింగ్ విభాగంలో వేముల సాయి దీపక్ 64వ ర్యాంకు, వై.సాయి నేహ 856వ ర్యాంకులు సాధించారని వారు వివరించారు. భవిష్యత్లో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# మంత్రుల అండతోనే తిరంగ్ యాత్రపై దాడి

**-దాడి చేసిన వారినొదిలేసి.. పోస్టులు పెట్టినవారిపై కేసులా?**
**-విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ అంజరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి**

ఖమ్మం మే 24, ప్రభాత వార్త:
దేశ రక్షణ కోసం ప్రాణాలను ఫణంగా పెడుతూ ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన ఆర్మీ జవన్లాకు మద్ధతుగా దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రలు జరుగుతుంటే ఎక్కడా లేని విధంగా ఖమ్మంలో జాతీయవాదాన్ని నిర్మూలించే దిశగా, జాతీయవాదులపై దాడి చేయడం శోచనీయమని, ఇది కేవలం మంత్రుల అండతో జరిగిన దుశ్చర్య అని ఎమ్మెల్సీ అంజరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ నేతలు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పుట్టిందే ముస్లింల కోసం అంటూ జిల్లాకు చెందిన మంత్రి వ్యాఖ్యలపై పిసిసి చీఫ్ మహేష్‌గౌడ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు సమాధానం చెప్పాలని, లేనిపక్షంలో ఆ మాట వాస్తవమేనని ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఖమ్మం నగరంలో జరిగిన తిరంగ యాత్ర సందర్భంగా ఓ వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులు జాతీయవాదులపై చేసిన దాడి విషయాన్ని పరిశీలించేందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో విచారణ కమిటీ శనివారం ఖమ్మం జిల్లాలో పర్యటించింది.



ఈ సందర్భంగా దాడిలో గాయపడిన బిజెపి ఖమ్మం జిల్లా లీగల్ అడ్వయిజర్ వెంకట్ గుప్తాను వారు పరామర్శించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్సీ అంజరెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొప్పు బాషా, లీగల్‌సెల్ అడ్వయిజర్ రమేష్ యాదవ్, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావులు మాట్లాడారు. ఖమ్మం గడ్డపై త్రివర్ణ పతాకం ఎగరడం ఇదే తొలిసారి కాదని, దేశం కోసం వీరోచిత పోరాటం చేస్తున్న ఆర్మీ జవాన్లకు మద్ధతుగా జరిగిన తిరంగ యాత్రపై దాడి చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వ్యాప్తంగా తిరంగ యాత్రలు జరుగుతున్నాయని, క్లిష్టమైన ప్రాంతాల్లోనూ ర్యాలీలను అడ్డుకున్న సంఘటన జరగలేదని, కానీ ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన దాడి దేశ భద్రతకు పెను ప్రమాదమన్నారు. కాంగ్రెస్‌కు చెందిన ఒక మంత్రి గతంలో ముస్లింల కోసమే తమ పార్టీ పుట్టిందంటూ చేసిన వ్యాఖ్యలే జాతీయవాదులపై జరిగిన దాడికి ఆజ్యం పోసిందని విమర్శించారు. ప్రధాన శాఖలకు ముగ్గురు మంత్రులున్న ఖమ్మం జిల్లాలో జాతీయవాదంపై జరిగిన దాడిని ఎందుకు ఖండిరచలేకపోయారని ప్రశ్నించారు. మతవిద్వేశాలు సృష్టించేలా వ్యాఖ్యలు చేసే మీలాంటి వారి అండ చూసుకొనే జాతీయవాదాన్ని వ్యతిరేకించడంతో పాటు, జాతీయవాదులపై దాడులకు దిగే దుస్థితి దాపురించిందని ధ్వజమెత్తారు. అలాంటి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసు శాఖ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారనే నెపంతో బిజెపి శ్రేణులపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈనెల 25న జిల్లాలో మహిళల నేతృత్వంలో సిందూర్ యాత్ర జరగబోతుందని, ఆపరేషన్ సిందూర్‌ను నిర్వహిస్తున్న ఇద్దరు మహిళా అధికారులతో పాటు, సిందూరాన్ని కోల్పోయిన మహిళలకు మద్ధతుగా ఈ కార్యక్రమం జరగబోతుందని, ఆ కార్యక్రమంలో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 25న జరగబోయే సిందూర యాత్రకు మహిళామణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ పీవీకి డాక్టర్ మురళి శుభాకాంక్షలు

ఖమ్మం, ప్రభాత వార్త :



రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ గా నియమితులైన ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్టు పి .వి శ్రీనివాస రావుకు తెలంగాణ హాస్పిటల్ న్యూరో సర్జన్ డాక్టర్ మురళి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఖమ్మం వచ్చిన పీవీ శ్రీనివాస రావును స్థానిక ఎన్ఎస్పీ అతిథి గృహంలో తెలంగాణ హాస్పిటల్ పీఆర్ఓ దాసరి శ్రీనుతో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళి మాట్లాడుతూ విధి నిర్వహణలో పీవీ శ్రీనివాస రావు మంచి గుర్తింపు పొందాలని ఆకాక్షించారు. ఖమ్మానికి చెందిన శ్రీనివాస రావుకు ఈ పదవి దక్కడం సంతోషంగా వుందన్నారు. తన పదవి ద్వారా ఎంతో మందికి మేలు జరగాలని ఆకాంక్షించారు.

## ఆర్టీఏ కమీషనర్ పి. వికి టియుడబ్ల్యుజె (ఐజెయు) అభినందనలు



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:
రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ గా నియమితులైన సినియర్ జర్నలిస్ట్ ,ఖమ్మం నగర వాసి పి వి శ్రీనివాస్ రావు కు టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా కమిటి అభినందనలు తెలిపింది. కమీషనర్ గా నియమితులైన అనంతరం తొలిసారిగా జిల్లాకు చేరుకున్న ఆయణ్ణి శనివారం పి. వి మిత్ర బ్రందం ఆధ్వర్యంలో స్దానిక ఐ ఎం ఏ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో టియుడబ్ల్యుజె (ఐజెయు) తరుపున సన్మానించి అభినందనలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారీ,ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్,సీనియర్ జర్నలిస్ట్ ,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావ్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు,యూనియన్ జిల్లా కోశాధికారి జనతా శివ,జనార్ధనాచారి,నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్,ప్రెస్ క్లబ్ కోశాధికారి నామ పురుషోత్తం,పసుపులేటి సత్యనారాయణ,ఏలూరి వేణుగోపాల్ రావు,కొత్తూరి రమేశ్,నారాయణ రావు ,మామిడాల మంజుల తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు మాట్లాడ్తూ రాజ్యంగ పరమైన సమాచార హక్కు చట్టం కమీషనర్ గా జర్నలిస్టుగా అవకాశం దక్కడం జర్నలిస్టు సమాజానికి ఎంతో గర్వకారణమని,గతంలో కూడా సినియర్ జర్నలిస్టులు కట్టా శేఖర్ రెడ్డి, బుద్దా మురళీ లు అవకాశం దక్కిందన్నారు.సమాచార శాఖ హక్కు చట్టంకు గత కొంత కాలంగా కమీషనర్లు లేక వేలాది ధరఖాస్తులు పేరుకుపోయాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఈ సందర్భంగా సూచించారు.

# రోడ్లపై లారీలు నిలిపితే క్రిమినల్‌కేసులు నమోదు

- లారీలను సీజ్‌చేస్తాం
- మణుగూరులో ఇసుకరీచ్‌ల రైజింగ్ కాంట్రాక్టర్లు, లారీ అసోసియేషన్ల నాయకులతో డీఎస్పీ రవీంద్రారెడ్డి



మణుగూరు, ప్రభాతవార్త, మే24 ః

రోడ్లపై ఇసుక, బొగ్గు లారీలను నిలిపితే వారిపై క్రిమినల్‌కేసులు నమోదుచేస్తామని మణుగూరు డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఇసుక రీచ్‌ల రైజింగ్ కాంట్రాక్టర్లు, లారీ ఓనర్స్ అసోసియేషన్లు, కోల్‌ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్‌ల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజలను ఇబ్బంది పెడితే సహించేదిలేదన్నారు. ఇసుక, బొగ్గు లారీల డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ఇసుక లారీల కోసం ఇసుకరీచ్‌ల రైజింగ్ కాంట్రాక్టర్లు, టీఎస్ఎండీసీ అధికారులు ప్రత్యేకంగా పార్కింగ్ ప్లేస్ ఏర్పాటుచేసుకోవాలన్నారు. ఇసుక లారీలు వెళ్లే గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్లపై వాటర్‌స్ప్రే చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేకంగా వాలంటీర్లను టీఎస్ఎండీసీ వారు నియమించాలన్నారు. రోడ్లపై లారీలను నిలిపిఉంచితే వెంటనే సీజ్‌చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. బీటీపీఎస్‌కు వెళ్లే బొగ్గు లారీలను బీటీపీఎస్ అధికారులు, సింగరేణి అధికారులు సమన్వయంతో రోడ్డుపై పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రోడ్లపై ఎలాంటి లారీలు నిలవకుండా సామాన్యప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో ఏడూళ్లబయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, బీటీపీఎస్ అసిస్టెంట్ కామాండెంట్ తిరుపతి, మణుగూరు ఎస్సై ప్రసాద్, టీఎస్ఎండీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# విద్యారంగానికి ప్రభుత్వం పెద్దపీట

- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు




మణుగూరు, ప్రభాతవార్త, మే24 ః

రాష్ట్రప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని, అమ్మ ఆదర్శపాఠశాలలకు కొన్ని వందల కోట్ల నిధులు సమకూర్చి విద్యారంగ అభివృద్ధికి కృషిచేస్తుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరు జడ్పీకోఎడ్యుకేషన్ హైస్కూలులో మండల ప్రాథమికస్థాయి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ఈ శిక్షణా తరగతుల కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడే విధంగా ఉంటుందన్నారు. మణుగూరు జడ్పీ హైస్కూలులో రూ.10లక్షల నిధులతో గ్రౌండ్‌ను అభివృద్ధిచేయడం జరిగిందన్నారు. మంచినీటి ప్యూరిఫై ప్లాంటు కూడా ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఇచ్చే శిక్షణా కార్యక్రమాలను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని ఇంకా మెరుగైన పద్ధతుల్లో విద్యార్థులకు విద్యాభోధన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎంపీవో వెంకటేశ్వర్లు, మణుగూరు ట్రైనీ ఎస్సై మనీషా తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో పర్యటించిన అదనపు కలెక్టర్ విద్యాచందన



మణుగూరు, ప్రభాతవార్త, మే 24 ః

మణుగూరు మండలంలో అదనపు కలెక్టర్(స్థానిక సంస్థల) ఎం.విద్యాచందన శనివారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె మండలంలోని తోగ్గూడెం, ముత్యాలమ్మనగర్, గుట్టమల్లారం, కట్టుమల్లారం, తిర్లాపురం గ్రామపంచాయతీల్లో నిర్మాణంలో ఉన్న ఇంకుడుగుంతలను పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ, నీటిసంరక్షణ లక్ష్యంగా చేపడుతున్న ఇంకుడుగుంతలు గ్రామీణప్రాంతాల్లో భవిష్యత్‌తరాల అవసరాలకు ఉపయోగపడేవిధంగా ఉండాలన్నారు. అనంతరం మండలంలో సోలార్‌విద్యుత్ ప్లాంటు కోసం కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. త్వరలోనే సోలార్‌ప్లాంటు ఏర్పాటుచేయడం కోసం ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఎం కన్సల్టెంట్ రేవతి, మణుగూరు తహశీల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, ఆయా గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో ప్రత్యేక చట్టం చేయాలి

- ఏటిఏ జిల్లా కార్యదర్శి జిమ్మా వెంకటేశ్వర్లు



పినపాక ప్రభాత వార్త, మే 24:

ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక చట్టం చేసి ఆదివాసీలకు 100 రిజర్వేషన్లు కల్పించాలని ఏటిఏ జిల్లా కార్యదర్శి జిమ్మా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఐలాపురం లో గల కస్తూర్బా గాంధీ విద్యాలయంలో జరుగుతున్న వృత్యంతర శిక్షణ కేంద్రంలో శనివారం (మధ్యాహ్నం భోజన విరామ సమయంలో) ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఐదో షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియామకాల కొరకు జీవో నెంబర్ 3 మాదిరిగానే ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడానికి ప్రభుత్వ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం శుభసూచకమన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూడా ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ప్రత్యేక చట్ట రూపకల్పనకు ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ సమావేశ ఏర్పాటుకు ప్రభుత్వ అధికారులను ఆదేశించి, ప్రత్యేక చట్టం తీసుకురావడానికి తీర్మానం చేసి,రాష్ట్ర అసెంబ్లీ ఆమోదంతో ప్రత్యేక చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయుల పిఆర్సిని వెంటనే ప్రకటించాలని,గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న గ్రేడ్ 2భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయుల అఫ్ గ్రేడేషన్ ప్రక్రియకు ప్రత్యేక చొరవ చూపాలని,అప్ గ్రేడ్ అయిన కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలకు ఉపాధ్యాయ, బోధనేతర సిబ్బంది పోస్టులు మంజూరు చేసి నియమకాలు చేపట్టాలని కోరారు. దరఖాస్తు చేసిన జిపిఎఫ్,టిఎస్ జిఎల్ఐ లోన్లను క్లియర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఏటిఏ రాష్ట్ర నాయకులు వజ్జ శ్రీకాంత్,ఎట్టి కృష్ణయ్య, పోలెబోయిన మోహన్ రావు,మల్కం కుమారస్వామి, సూరపల్లి నరసింహారావు, కొమరం నరేష్,కోరగట్ల రాజేష్,ఊకే రామస్వామి,పోలె బోయిన రవికుమార్, పోలె బోయిన కాంతారావు,మైపతి తిరుమలరావు,తోలెం ప్రశాంత్,ఉండం వీరభద్రం,సుతారి విజయ్,కుంజ రఘు, సోలం పద్మ,కారం సునీత,ఈసం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి ఇంకుడు గుంత తప్పనిసరి

- ఎంపీఓ వెంకటేశ్వరరావు



పినపాక ప్రభాతవార్త, మే 24:

ప్రతి ఇంటికి ఇంకుడు గుంత తప్పనిసరి కలిగి ఉండాలని ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు.జిల్లా కలెక్టర్ జితేశ్ వి.పాటిల్ ఆదేశాల మేరకు జలశుద్ధి పథకంలో భాగంగా చేపడుతున్న నిర్మాణాలను ఆయన స్థానిక కార్యదర్శులతో కలిసి శనివారం పరిశీలించారు. మండల పరిధిలో మారేడు గూడెం గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాలను అయన పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించారు.కలెక్టర్ సైతం స్వయంగా ఇంకుడు గుంత తవ్వి వాటి ప్రాధాన్యాత వివరించడంతో ప్రజలు అర్థం చేసుకొని ఇంకుడు గుంతలు తీయడానికి ముందుకు వస్తున్నట్లుగా తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమా మహేష్, బోటుగూడెం సెక్రటరీ జ్యోతి,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పలువురు సీఐలకు బదిలీలు

కొత్తగూడెం క్రైం, మే 24 – ప్రభాతవార్త:

ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు మల్టీ జోన్1 పరిధిలో విధులు నిర్వహిస్తున్న పలువురు సీఐలకు బదిలీలు జరిగాయి. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా డీఎస్పీలో ఉన్న ఇ.శ్రీనివాస్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎస్పీ ఎగ్జిస్టింగ్ వేకెన్సీకి బదిలీ చేశారు. హైదరాబాద్ ఐజీపీ కార్యాలయంలో వెయింటింగ్‌లో ఉన్న బి.రవిని రాజన్న సిరిసిల్ల జిల్లాలో సీఐ శ్రీనివాస్ స్థానంలో నియమించారు. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కాగజ్‌నగర్ ట్రాఫిక్ సీఐగా ఉన్న పాటి నాగబాబును మణుగూరు సీఐగా బదిలీపై నియమించారు. వెయింటింగ్‌లో ఉన్న చలమల నరేష్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా సీసీఎస్‌కు బదిలీ చేశారు. బదిలీ అయిన వారు వెంటనే తమ విధుల్లో చేరాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# నేడు కరెంటు సరఫరా నిలిపివేత

పాల్వంచ టౌన్, మే 24 – ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలోని ప్రధాన సబ్ స్టేషన్ లో అత్యవసర మెయిన్టెనెన్స్ పనులు చేపడుతున్న దృశ్య, పట్టణంలో నీ వివిధ ప్రాంతాలలో వివిధ ప్రాంతాలలో కరెంటు సరఫరా నిలిపివేయనున్నట్లు సబ్ స్టేషన్ పట్టణ 1,2 ఏ ఈ లు మధు, ప్రతాప్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని బస్టాండ్, మార్కెట్ ఏరియాల్లో బొల్లూరు గూడెం, కేపీస్సీ రోడ్డు, టీచర్స్ కాల నీ, కరకవాగు, పాత పాల్వంచ, నవభారత్, ఎర్రగుంట, అయ్యప్ప నగర్, శ్రీనివాస్ కాలనీ ప్రాంతాలలో ఉదయం 8 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు కరెంటు సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. కావున ఆయా ప్రాంతాల్లోని విద్యుత్ వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

# క్షయ వ్యాధి అంతానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

**-డాక్టర్ మనిష్ రెడ్డి**



**గుండాల మే 24 ప్రభాతవార్త:**

క్షయ వ్యాధి అంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్యులు ఇచ్చిన సలహాలు సూచనలు తూచా తప్పకుండా పాటించాలని డాక్టర్ మనీష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రాన్యూల్ అనే స్వచ్ఛంద సంస్థ శనివారం నిర్వహించిన అక్షయపాత్ర కార్యక్రమం ద్వారా పంపించిన న్యూట్రిషనల్ కిట్లను స్థానిక వైద్యాధికారి డాక్టర్ 15 మంది క్షయ వ్యాధికి మందులు వాడుతున్న రోగులకు ఒక్కొక్కరికి 5 కిట్ల చొప్పున స్వతాగా సుమారు 90 కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం అనగా మాంసాహారం, చికెన్, చేపలు, గుడ్లు, పన్నీరు, పాలు, పాల పదార్థాలు, చిక్కుడు జాతి ఉత్పత్తులు, డ్రై ఫ్రూట్స్ మొదలగునవి అధికంగా తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి ద్వారా క్షీణించిన ఊపిరితిత్తుల కణజాలం త్వరగా అభివృద్ధి చెంది వ్యాధిగ్రస్తుడు చాలా త్వరగా కోలుకుంటాడని అన్నారు. మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ జిల్లా కావడం వల్ల పేదరికం ఎక్కువ కాబట్టి ఈ సమస్యను గుర్తించిన గ్రాన్యూల్ స్వచ్ఛంద సంస్థ వారు పెద్ద మనసుతో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషనల్ కిట్లు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని వీరిలాగే సమాజంలోని పారిశ్రామికవేత్తలు, ధనవంతులు, స్వచ్ఛంద సంస్థలు కూడా క్షయ వ్యాధిగ్రస్తులకు తమ వంతు సహాయంగా మంచి పోషకాహారం స్వచ్ఛందంగా అందజేసి క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవడానికి సహకరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్న 2025 సంవత్సరం కల్లా క్షయ వ్యాధి అంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డివిజన్ క్షయ యూనిట్ అధికారి శంకర్, హెల్త్ అసిస్టెంట్ బిక్షయ నాయక్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పర్షక లక్ష్మన్న సేవలు మరువలేనివి

**మాస్ లైన్ రాష్ట్ర నాయకులు నాయిని రాజన్న**

**గుండాల మీ 24 ప్రభాతవార్త :**

పార్టీ ఏ పిలుపునిచ్చిన ప్రజలతో మమేకమై పని చేస్తూ ఎన్ని నిర్బంధాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా ఎన్నో సేవలందించిన సేవలందించిన పర్షక లక్ష్మన్న సేవలు మరువలేనివని సిపిఐ ఎంఎల్ ప్రజాపంద రాష్ట్ర నాయకులు నాయిని రాజన్న అన్నారు. మండల పరిధిలోని కాచనపల్లి గ్రామంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు కామ్రేడ్ లక్ష్మన్న చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభలో మాస్ లైన్. మండల నాయకులు బోర్ర ఎంకన్న. అధ్యక్షతన వహించగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా. రాష్ట్ర నాయకులు నాయిని రాజన్న. జిల్లా నాయకులు మాచర్ల సత్యన్న, డివిజన్ కార్యదర్శి ఈసం శంకరన్నలు మాట్లాడుతూ కామ్రేడ్ వర్షిక లక్ష్మన్న సీనియర్ నాయకులు సిపిఐ ఎంఎల్ ప్రజాపంద పార్టీ గ్రామ కార్యదర్శిగా ఐదు సంవత్సరాలుగా పార్టీ మండల కమిటీ సభ్యుడుగా కాచన పల్లి గ్రామ ప్రజలకు, మండల ప్రజలకు ఎనలేని సేవచేసిన సీనియర్ నాయకులు అన్నారు. ఈ ప్రాంతంలో పోడు భూముల సమస్య పోడు భూముల హక్కుల కోసం ముందుండి పోరాడిన నాయకులు కుటుంబ సమస్యల నుండి గ్రామ అభివృద్ధి సమస్యల వరకు పరిష్కరించడంలో కపటంలేని పెద్ద మనిషిగా గుర్తింపు కలిగిన వ్యక్తి పార్టీ సభ్యులుగా గ్రామ పెద్దలుగా ఉండి అందరితో కలుపుగోలుగా ఉండే వ్యక్తి అని కొనియాడారు. పెట్టుబడిదారీ వ్యవస్థ వ్యతిరేకంపై జరుపుతున్న శ్రమ దోపిడి కి ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుతున్న ఉద్యమాలలో ప్రజల పక్షాన నిలబడిన కా లక్ష్మన్న ఇక మనతో లేడని చెప్పడానికి కా లక్ష్మన్న మరణ కాచినపల్లి ప్రజలకే కాదు మండల ప్రజలకు తీరని లోటుగా భావిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో. సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు శేఖర్. కొమరం శాంతయ్య ఈసం చంద్రన్న తెల్లం రాజు, గొజ్జల వెంకటేశ్వర్లు పూనెం లక్ష్మయ్య. ఈసం సమ్మయ్య. ఎట్టి రాంబాబు. యానగంటి గణేష్. గట్టి రమేష్. తదితరులు పాల్గొన్నారు.



# ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయి

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**




ఇల్లందు టి పి టి ఎఫ్ ఐదురోజుల శిక్షణ తరగతులకు హాజరైన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు వృత్యాంతర శిక్షణ తరగతులు ఉపాధ్యాయులకు ఎంతో మేలు చేస్తాయి ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవటం ఎంతగానో దోహద పడతాయి అని టి పి టి ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి ఎస్ పూర్ణచంద్రరావు కోరారు. దేశవ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలలో నేషనల్ అచీవ్మెంట్ సర్వే వెల్లడించిన ఫలితాలు తెలంగాణ రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు చాలా తక్కువగా నమోదయినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థి, విద్యార్థిగా మారి బోధిస్తున్నప్పటికీ సమాజంలో మీడియా, యూట్యూబ్ వంటి వలన పిల్లలు నేర్చుకునే సామర్థ్యాన్ని కోల్పోతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులు మాత్రమే ఒకటో తరగతిలో అడ్మిషన్ అవుతున్నారాణి. గత, ప్రస్తుతం ప్రభుత్వం విచ్చలవిడిగా ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చి ఎల్కేజీ, యూకేజీ అని మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను మాత్రమే ప్రైవేటు పాఠశాలకు ప్రభుత్వం పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులకు రావలసిన ఐదు డి ఏ లను ఇవ్వకుండా ప్రజలలో ద్రోహులుగా చిత్రీకరిస్తుంది ప్రభుత్వం. పోరాడి సాధించుకున్న హక్కులను కోల్పోతున్నాం. ఇకనైనా ఐక్య ఉద్యమాలు చేసి హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు గ్రామాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో మంచి సంబంధాలు కలిగి సమాజంలో జరుగుతున్నటువంటి పరిస్థితులు, విద్య వ్యాపారి కరణలు, విధానాలు సమస్యలపై పోరాటాలు చేయాలని టి పి టి ఎఫ్ సీనియర్ నాయకులు జిల్లా కౌన్సిలర్ సిహెచ్ రమేష్ గారు, రాష్ట్ర మాజీ కౌన్సిలర్ గుమ్మడి సమ్మయ్య గారు, మండల అధ్యక్షులు బి వెంకట్రావు , ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు గారు, గుండాల మండల అధ్యక్షుడు బి రాంజీ గారు, ఆళ్లపల్లి మండల అధ్యక్షులు భోజ్య గారు, టిపిటిఎఫ్ మాజీ అధ్యక్షులు గుగ్గిలసమ్మయ్య గారు, మాజీ ప్రధాన కార్యదర్శి ఇమ్మానియేల్ గారు, కౌన్సిలర్ బి శివ గారు, డి బి కే పూర్ణిమ గారు, నీలిమ గారు, నాగమణి గారు, కవిత గారు, విజయ గారు ,మొదలైన వారు పాల్గొన్నారు,




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# పాలిసెట్ లో మార్గదర్శినికి ర్యాంక్ లు

**ఇల్లెందు అర్బన్, మే 24, ప్రభాతవార్త :**



పాలీసెట్ ఫలితాలలో రాష్ట్రస్థాయి ఉత్తమ ర్యాంక్ లు సాధించినట్లు పట్టణానికి చెందిన మార్గదర్శిని విద్యా సంస్థల యాజమాన్యం పేర్కొంది. తమ పాఠశాలలో చదివిన విన్య 600వ, ర్యాంకు, గుర్రం చరణ్ 2,007వ, ర్యాంక్, ఎం. సిద్దార్థ 2,691, వరుణ్ సందేశ్ 2,786వ, ర్యాంక్ లు సాధించారని తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మార్గదర్శిని విద్యాసంస్థల డైరెక్టర్ లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావ్, యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణలు అభినందించారు.

# పాలిసెట్ లో గురుదత్తకు ఉత్తమ ర్యాంకులు

**ఇల్లందు టౌన్, మే 24, ప్రభాతవార్త:**



ప్రభుత్వం శనివారం ప్రకటించిన పాలీసెట్ ఫలితాలలో పట్టణానికి చెందిన శ్రీ గురుదత్త కోచింగ్ సెంటర్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పుట్టా విజయ్ కుమార్, గణిత ఉపాధ్యాయులు లక్ష్మణ్, ప్రియదర్శిని స్కూల్ కరెస్పాండెంట్ వంగపండ్ల మహేందర్ లు తెలిపారు. కోచింగ్ సెంటర్ కు చెందిన గుర్రం చరణ్ 2007ర్యాంక్, పి. కావ్య శ్రీ 2378, యం. సిద్దార్థ 2691, యం. వరుణ్ సందేశ్ 2786 ర్యాంకులు సాధించారని తెలిపారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను మార్గదర్శిని విద్యాసంస్థల డైరెక్టర్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు, అర్వపల్లి రాధాకృష్ణలు అభినందించారు.

# స్మశాన వాటికలో ఇంకుడు గుంతలు

**ఇల్లందు టౌన్, మే 24, ప్రభాతవార్త:**

పట్టణంలోని నెంబర్ 2 బస్తిలో గల హిందూ స్మశాన వాటికలో శనివారం ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టారు. జలశక్తి కార్యక్రమంలో భాగంగా పట్టణంలో ఇప్పటివరకు 60 ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ చింతా శ్రీకాంత్ తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.



# నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి

**- మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య**

**దమ్మపేట రూరల్, మే 24 ప్రభాతవార్త :**

నూతన వ్యవసాయ మార్కెట్ విధానం రద్దు చేయాలని, వ్యవసాయ రంగంలో సోమనాథ్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని, గిట్టుబాటు ధర కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతన్న ఉద్యమించాలని ఇల్లెందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వి.ప్రభాకర్ పిలుపునిచ్చారు. బహిరంగ సభ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న అధ్యక్షతన శనివారం నిర్వహించారు.బహిరంగ సభకు ముందు దమ్మ పేట బస్టాండ్ సెంటర్ నుంచి మార్కెట్ యార్డ్ రోడ్డు అంబేద్కర్ సెంటర్ మీదుగా బహిరంగ సభ ప్రాంగణం వరకు భారీ ఎత్తున అరుణోదయ కళాకారులతో ఎర్ర కావత్ నిర్వహిస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు. బహిరంగ సభలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్లు మాట్లాడుతూ మోడీ అధికారం లోకి రావడానికి స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి రైతులకు రెండింతల ఆదాయం తెచ్చి పెడతానని హామీ ఇవ్వడమే కాకుండా స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు బ్యాంకు ఖాతాలో వేస్తానని మోసం చేశాడన్నారు. మూడు నల్ల చట్టాలు తెచ్చి రైతులకు అన్యాయం చేశారని 13 నెలలు రైతు వ్యతిరేక ఉద్యమం కొనసాగిందన్నారు. 750 మంది రైతులు ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేసుకున్నారు. రైతాంగానికి క్షమాపణ చెప్పి మూడు నల్ల చట్టాలు ప్రకటించారని, రైతులను అప్పులు ఊబిలోకినట్టే విధంగా చట్టాలు ఉన్నాయన్నారు. నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసి గిరిజనులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, ఆదివాసి గిరిజనులకు భూమికి పట్టాలు అందించాలని డిమాండ్ చేశారు.




కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం, పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కూకలకుంట రవి, మాస్ లైన్ జిల్లా నాయకులు అమర్లపూడి రాము, నాయని రాజు, గోగినేపల్లి ప్రభాకర్, అఖిలభారత ఐక్య రైతు సంఘ జిల్లా కార్యదర్శి కల్లూరు కిషోర్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు కెచ్చల కల్పన, అఖిలభారత ఐక్య రైతు సంఘం పాల్వంచ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు వీరబాబు, నాగేశ్వరరావు, మాస్ లైన్ మండల కార్యదర్శి ముత్యాలరావు, శరత్, దుర్గా తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో పర్యటించిన అడిషనల్ డిఆర్‌డిఓ

**దమ్మపేట, మే 24 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అడిషనల్ డిఆర్‌డిఓ నల్లబోతుల రవి శనివారం దమ్మపేట మండలంలో పర్యటించారు. మండలంలోని జలశక్తి అభియాన్‌లో భాగంగా 1550 సోక్‌పిట్లు నిర్మాణంకు జిల్లా కలెక్టర్ జతేష్‌వి పాటిల్ టార్గెట్ ఇవ్వగా అందులో 1250 పూర్తి చేయడం జరిగింది. వీటిని పరిశీలించిన అడిషనల్ డిఆర్‌డిఓ మాట్లాడుతూ రేపటిలోగా మొత్తం టార్గెట్ పూర్తిచేయడం జరుగుతుందని అన్నారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకించి భూగర్భజలాలు పెంచుటల భాగంగా జల సంచాయి, జల బాగిదారు కార్యక్రమంలో భాగంగా ఈ సోక్‌పిట్‌లు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవీంద్రరెడ్డి, ఎంపిఓ రామారావు, ఎపిఓ సుధాకర్, సెక్రటరీ గోపి, సంజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు

**దమ్మపేట రూరల్, మే 24 ప్రభాతవార్త :**



గత ఐదు రోజులుగా మండల పరిధిలోని పట్వారిగూడెం పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు శిక్షణ తరగతులు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఎంఈఓ కె. లక్ష్మీ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రాథమిక స్థాయిలోని తెలుగు, ఆంగ్లము, గణితము, పరిసరాల విజ్ఞానంతో పాటు ఏఐ సైబర్ సెక్యూరిటీ, తదితర అంశాలపై శిక్షణం ఇవ్వడం జరిగిందన్నారు. శిక్షణ కార్యక్రమంలో 130 మంది ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు అని తెలిపారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలో నైపుణ్యాలను సాధించడానికి కావాల్సిన నూతన విధానాలను ఈ శిక్షణలో నేర్చుకోవడం జరిగిందన్నారు. జూన్ 6 నుండి ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమం విజయవంతం చేసి అధిక సంఖ్యలో విద్యార్థుల నమోదుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీలు బేటి రామకృష్ణ, ప్రభాకర్ వి.షారోన్ కుమారి, వి.రాంబాబు, రవి, కృష్ణ, రామ్ సాగర్, సౌమ్య, తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ సాగువలనే గిరిజన రైతులు బాగుపడ్డారు

**- మాజీ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ కొయ్యల అచ్యుతరావు**

**దమ్మపేట, మే 24 ప్రభాతవార్త:**



పామాయిల్ సాగువలనే గిరిజన రైతులు బాగుపడ్డారని మార్కెట్ కమిటీ మాజీ వైస్ ఛైర్మన్ కొయ్యల అచ్యుత రావు పేర్కొన్నారు. శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ దమ్మపేట మండలంలో రైతులకు అధిక ఆదాయం తెచ్చిపెట్టే పామాయిల్ అని అన్నారు. దమ్మపేట మండలంలో ఆయిల్ ఫాం సాగు చేస్తున్న రైతులు రోజురోజుకు పెరుగుతున్నారని అన్నారు. ముఖ్యంగా గిరిజన రైతులు అధికంగా ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గు చూపుతున్నారని ఈ క్రమంలో 2,3 ఎకరాలు ఉన్న రైతులు ఎక్కువగా పామాయిల్ పంట వేసుకోవడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. పేద రైతులు బాగుపడటం ఇష్టంలేని కొంతమంది ప్రైవేట్ ఫ్యాక్టరీల యాజమాన్యాలు కొంతమంది వ్యక్తుల ద్వారా తెలంగాణ ఆయిల్ పేడ్ లో ఆఫ్ టైప్ మొక్కలు ఉన్నాయని దుష్ప్రచారం చేస్తూ ప్రైవేట్ కంపెనీలకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. పేద గిరిజన హరిజన రైతులు బాగుపడటం ఇష్టం లేని కొంతమంది బడా వ్యక్తులు వ్యవసాయ మంత్రి తుమ్మల పైన లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. అలాంటి వ్యక్తులను గిరిజన సమాజం సహించదని కొయ్యల పేర్కొన్నారు.




# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట, మే 24 ప్రభాతవార్త:**

మండలంలోని గండుగులపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు మంజూరి కాబడిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 25 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.9,99,500ల విలువైన చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాన్య మధ్య తరగతి ప్రజలకు వైద్య ఖర్చులు అత్యవసర సర్జరీలకు ఎల్‌ఓసిలు ముఖ్యమంత్రి సహాయనిధి రూపంలో కోట్ల రూపాయలు వెచ్చించి ప్రజల ప్రాణాలు కాపాడుతోందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి సహాయనిధి లాంటి పథకాలు గరిష్ఠంగా ప్రజలకు ఉపయోగపడాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణకు వచ్చిన అధికారులను అడ్డుకున్న గ్రామస్థులు

**- అధికారులను నిర్బంధించి ధర్నా చేసిన గ్రామస్థులు**



**అశ్వారావుపేట రూరల్, మే 24 ప్రభాతవార్త:**

సీతారామ ఎత్తిపోతల పథకం 7,8వ ప్యాకేజీలకు సంబంధించి భూసేకరణ గ్రామ సభకు వచ్చిన అధికారులను గ్రామస్థులు అడ్డుకున్న సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ పంచాయతీలో సీతారామ కాలువ భూసేకరణకోసం అధికారులు రాగా వారిని నిర్బంధించిన గ్రామస్థులు ధర్నా చేశారు. రామన్నగూడెం పంచాయతీలో 17 సంవత్సరాల క్రితం వెంకమ్మ చెరువు వరద కాలువ నష్టపరిహారం నేటికి మంజూరి చేయలేదని, రామన్నగూడెం గ్రామ పంచాయతీలో ఆదివాసీలకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరి చేయలేదని వారు ఆందోళన చేశ్రరు. జిల్లా కలెక్టర్ వచ్చి మా సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్థులతో మాట్లాడారు. సోమవారం జిల్లా కలెక్టర్ వద్దకు సమస్యను తీసుకువెళ్ళి పరిష్కారం చేయనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో గ్రామస్థులు మాట్లాడుతూ సోమవారం మా సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరాహార దీక్షలు చేస్తామని వారు అధికారులకు తెలిపారు.

# ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు మానుకోండి

**- పదేళ్ళలో పాతిక గృహాలు కూడా మంజూరు చేయలేదు...**

**- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి...**

తల్లాడ, మే 24, (ప్రభాతవార్త)

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ళలో పట్టుమని పాతిక గృహాలు మంజూరు చేయలేదని, ఏడాదిన్నర కాలంలో తల్లాడ మండలానికి 550 గృహాలు మంజూరు చేశామని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వెల్లడించారు. శనివారం స్థానిక ఆర్‌బి గార్డెన్‌లో ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసిన అనంతరం కల్లూరు ఆర్డిఓ ఎల్. రాజేంద్రగౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుండగా చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్ళు అధికారంలో ఉండి, నియోజకవర్గంలో పక్కా గృహాలు మంజూరులో పూర్తిగా వైఫల్యం చెందారని, మొదటి దఫా, 3500 గృహాలు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు. పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకు ఏ విధంగా సహకారం అందించారో గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మరిన్ని పథకాలు ప్రజలకు చేరువవుతాయని, ప్రతిపక్షాలను గెలిపిస్తే అభివృద్ధి శూన్యం అన్నారు. ఈ సందర్భంగా మంజూరైన లబ్ధిదారులతో ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ శివ ప్రసాద్, తహశీల్దార్ వి. సురేష్‌కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, జక్కంపూడి కిషోర్, దుండేటి వీరారెడ్డి, రాయల రాము, అడపా అనిల్



చౌదరి, తుమ్మలపల్లి రమేష్, కటికి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే...



పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు అమోఘంగా ఉందని కొనియాడారు.

# జాబ్‌మేళాలో మంచినీరు అందించిన లయన్స్‌క్లబ్‌లు

వైరా,మే24,(ప్రభాతవార్త):

వైరా జూనియర్ కళాశాలలో స్థానిక శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ వైరా సంయుక్త ఆధ్వర్యంలో జాబ్‌మేళాకు వచ్చిన విద్యార్థిని, విద్యార్థులకు అధికారులకు మంచినీటి బాటిల్స్ మంచినీటిని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ 5వేల మందికి సరిపోను మంచినీరు అందించడం మంచి సేవా కార్యక్రమాన్ని లయన్స్‌క్లబ్‌లను కొనియాడారు. అనంతరం ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ క్లబ్‌ల సభ్యులు మంచినీటి కోసం ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రారంభించి బాటిల్స్‌ను జాబ్‌మేళాకు వచ్చిన వారికి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర హస్తకళల సంస్థ ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, వైరా సొసైటీ అధ్యక్షులు బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ సూతకాని జైపాల్, జీఎస్టీ కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రటరీ లగడపాటి ప్రభాకర్‌రావు,



జోన్ ఛైర్మన్ ఎలెక్ట్ చింతోజు నాగేశ్వరరావు, వైరా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు, గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్, కోశాధికారి ఉయ్యూరు రామకృష్ణ, క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్, కోశాధికారి మరికంటి రాంగోపాల్, గ్రేట్ విజన్ క్లబ్ సభ్యులు గంగవరపు కిషన్, వైరా క్లబ్ సభ్యులు, చెరుకూరు శ్రీనివాసరావు, ఏపూరి రాజారావు, గజ్జల కృష్ణమూర్తి, పులి కృష్ణార్జున్‌రావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్‌మేళాలో సింగరేణి సెక్యూరిటీ, సిబ్బంది సేవలు శభాష్

వైరా,మే24,(ప్రభాతవార్త):

వైరాలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క చొరవతో సింగరేణి సహకారంతో జరిగిన మెగా జాబ్‌మేళా కార్యక్రమంలో కొత్తగూడెం సింగరేణి సిఎం సాల్మన్‌రాజు పర్యవేక్షణలో ఆయన సూచనల మేరకు సింగరేణి సెక్యూరిటీ, సిబ్బంది అందించిన సేవలు అమోఘం. జాబ్‌మేళాకొచ్చిన యువతకు పలు సూచనలు చేస్తూ వారికి సహకరిసూనత ఓపికతో విధులు నిర్వహించి అందరితో శభాష్ అనిపించుకున్న సింగరేణి సెక్యూరిటీ సిబ్బందికి నిరుద్యోగ యువత అభినందనలు తెలిపారు. వీరికి సహకార తోడ్పాటు అందించిన జిఎం సాల్మన్ రాజును వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్, జూనియర్ ఇన్స్‌పెక్టర్



వెంకటేశ్వర్లు, క్లర్క్ మోహన్‌రెడ్డి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉరుములు మెరుపులతో భారీ వర్షం

**- వేసవి తాపం నుండి ప్రజలకు ఉపశమనం**

**- వర్షం రాకతో హర్షం వ్యక్తం చేసిన రైతన్నలు**

కామేపల్లి,మే 24 (ప్రభాతవార్త) :

కామేపల్లిలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. మండు వేసవిలో ఆకాశం ఒక్కసారి రిగా మేఘావృతమై బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో విరామం లేకుండా వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడింది. వేసవితాపం నుండి



ప్రజలు ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు ఉపశమనం పొందారు. ఈ వర్షం రైతులు ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు ఎంతగానో ఉపయోగపడనుంది. మే చివరి వారంలోనే ఆశాజనకంగా వర్షాలు కురుస్తుండటంతో రైతులు, వ్యవసాయ కూలీలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నా రు.





## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# అన్నారుగూడెం బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడి మృతి



తల్లాడ, మే 24, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని అన్నారుగూడెం బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కోపెల కృష్ణయ్య (65) మృతిచెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తుది శ్వాస విడిచారు. సిపిఎం పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసి దివంగత దొడ్డా కృష్ణయ్యకు ప్రధాన అనుచరుడిగా కొనసాగగా ఆయన మరణానంతరం కృష్ణయ్య సోదరుడు అయిన మాజీ ఎంపిపి దొడ్డా శ్రీనుకు విధేయుడిగా పనిచేశారు. ఆయన మృతి పట్ల దొడ్డా శ్రీను, మారెళ్ళ దేవేందర్ తదితరులు నివాళులర్పించారు.

# భూమి ఉన్న ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**- ఆసక్తి కనబరిచిన రైతులు**

కారేపల్లి మే 24 (ప్రభాతవార్త) :



భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏఈఓ లు చంద్రకళ మహేష్ లు అన్నారు. మండల వ్యవసాయ అధికారి బట్టు ఉమా శంకర్ ఆదేశాలతో సింగరేణి మండలం మాదారం పంచాయతీ కార్యాలయంలో శనివారం ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం చేపట్టారు. ఉమ్మడి పంచాయతీల పరిధిలోని రైతులు ఉదయమే అధిక సంఖ్యలో పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. మాదారం పరిధిలో 98 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఏ ఈ ఓ లు మాట్లాడుతూ ఈ క్లస్టర్ పరిధిలో 2500 మంది రైతులలో ఇప్పటివరకు 650 మంది రైతులు పేరు నమోదు చేసుకున్నారు అన్నారు. నిరంతరం ఈ ప్రక్రియ ఇచ్చిన గడువు మేరకు కొనసాగుతుందన్నారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం భూమి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఈ ప్రత్యేక రైతు విశిష్ట గుర్తింపు సంఖ్యకు సంబంధించిన వివరాలను వ్యవసాయ శాఖకు అందచేయాల్సి ఉంటుందన్నారు.రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు నెంబరుకు లింక్ చేసినటువంటి మొబైల్ ఫోన్ నెంబరు అందజేయాల్సి ఉందన్నారు. ఈ మొబైల్ నెంబర్ కు మూడు ఓటీపిలు రావడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలోనే 14 అంకెల సంఖ్యను కేటాయించనున్నారు. దీనిని యూనిక్ ఫార్మర్ ఐడి అని పిలుస్తారు. దీని ద్వారా రైతులకు సంబంధించిన అన్ని వివరాలను డిజిటల్ ఫార్మాట్లో భద్రపరచనున్నారు.ఆధార్ ఎలాగైతే ప్రతి పౌరునికి ఒక గుర్తింపు అందించిందో ఇప్పుడు ఈ ఫార్మర్ రిజిస్ట్రీ కూడా రైతులకు ఒక గుర్తింపు అందించనుంది ముఖ్యంగా వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేసే క్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును చేపట్టిందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు కూడా ఇందులో మీరు రిజిస్ట్రీ చేయించుకోవచ్చు. అయితే దీనిలో రైతులకు ఆధార్ సంఖ్యతో పాటు, అనుసంధానం చేసిన ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీ నెంబర్ అందిస్తారు. ఇకపై కేంద్ర ప్రభుత్వం అమలు చేసే అనేక పథకాలకు కూడా ఈ ఫార్మర్ రిజిస్ట్రీ అనేది తప్పనిసరి అవుతుందని తెలిపారు. పీఎం కిసాన్ పి ఎం ఎఫ్ బి వై ఫసల్ బీమా యోజన కిసాన్ క్రెడిట్ కార్డు వంటి పథకాలకు ఈ రిజిస్ట్రేషన్ అనేది తప్పనిసరి కావాలన్నారు.

# గౌరిగూడెంలో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే


మాజీ సర్పంచి మందపాటి ముత్తా రెడ్డి,అంకిరెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు...

**సత్తుపల్లి మే 24 (ప్రభాతవార్త) :** సత్తుపల్లి మండలం గౌరీ గూడెం గ్రామంలో సింగరేణి సంస్థ సహాయ సహకారాలతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శనివారం ప్రారంభించారు. సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో ప్రజల మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో కొత్తగూడెం సింగరేణి జనరల్ మేనేజర్ ఎం సాలెం రాజు ప్రజల యొక్క దాహార్తిని తీర్చడానికి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి రాగమయి దయానందుకు సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గౌరీగూడెం ఇందిరమ్మ లబ్దిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేతుల మీదుగా ఇల్లు పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి సింగరేణి పిఓ ప్రహ్లా ద్ సంక్షేమ అధికారి దేవదాస్ ,సీనియర్ నాయకులు

# పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడిన ధన్యజీవి గిరిప్రసాద్...

**- వర్ధంతి సభలో సిపిఐ నేత దండు...**




**సత్తుపల్లి మే 24 (ప్రభాతవార్త) :** భూమి కోసం భుక్తి కోసం పీడిత జన విముక్తి కోసం దున్నేవాడికే భూమి కావాలని నిరంతరం పేదల కోసం పోరాడిన ధన్యజీవి కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ కొనియాడారు. కామరెడ్డి నల్లమల్ల గిరిప్రసాద్ 29వ వర్ధంతి సభ సత్తుపల్లి లో శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో దండు ఆదినారాయణ మాట్లాడుతూ ఉన్నతమైన చదువుని వదులుకొని అన్ని రకాల అవకాశాలు ఉన్నా పీడిత ప్రజల కోసం పనిచేయాలని తలంపుతో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడుగా మారి ఆ తర్వాత అంచలంచెలుగా రాజ్యసభ సభ్యులుగా సిపిఐ ఆల్ ఇండియా ఉప కార్యదర్శిగా అనేక బాధ్యత నిర్వహించి తుపాకీ గుండు మచ్చ తప్ప మచ్చలేని మహానాయకుడుగా అనేక పోరాటాలకు నాయకత్వం వహించి తెలంగాణ సాయుధ పోరాటంలో ఘనమైన పాత్ర పోషించారని ఆయన చూపించిన మార్గంలో పయనించటమే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ముందుగా గిరి ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ మండల కార్యదర్శి యోబు సిపిఐ పట్టణ నాయకులు పాలకుర్తి వీరయ్య పుట్పాత్ వ్యాపారుల సంఘం నాయకులు అయినప్పుడు ప్రభాకర్ కృష్ణ రాంబాబు వీర్రాజు వెంకట్రావమ్మ జయమ్మ మణెమ్మ రాములమ్మ సత్యనారాయణ వెంకటేశ్వర్లు శివ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు

**- సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**

**- కల్లూరు మండలంలో, కల్లూరు పట్టణంలో 746 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ**



**కల్లూరు, మే 24, (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేద కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మనిర్మాణం లో భాగంగా కల్లూరు మండలం లో, కల్లూరు పట్టణం లోని అన్ని గ్రామాల వారీగా, వార్డుల వారీగా 746 మంది పేద కుటుంబ లబ్ధిదారులకు శనివారం కల్లూరు పాదిఖానా కళ్యాణ మండపం లో ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ ఇంటి ఆడపడుచులా ఇందిరమ్మఇల్లు పూర్తయ్యాక పాలు పొంగించి, మీ ఇంటి గృహప్రవేశం లో పాల్గొంటానని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పేదింటి ప్రజలు 10 సంవత్సరాలు నిరీక్షణ తర్వాత తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం పేదవాడి ఇంటి కల నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో, సత్తుపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లు గృహ నిర్మాణం చేసుకోవటానికి మనందరం ఒక పండగ లాగా, కాంగ్రెస్ కుటుంబ సభ్యులు లాగా ఇందిరమ్మ పట్టాలు తీసుకుంటున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రమే పేద కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని తెలిపారు. దళిత నియోజకవర్గమైన మన సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర మంత్రి బట్టి విక్రమార్క కి, తుమ్మల నాగేశ్వరరావు కి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఈ సందర్భంగా ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆర్డీవో రాజేందర్ గౌడ్, గృహ నిర్మాణ శాఖ డీఈ, ఎంపీడీఓ, తహశీల్దార్, హౌసింగ్ ఆఫీసర్ మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణంలో మొదటినుండి చేపట్టవలసిన ప్రతి అంశాన్ని లబ్ధిదారులకు పూర్తిగా వివరించారు. కల్లూరు మండలం, కల్లూరు పట్టణంలో, మండలంలో ఇందిరమ్మ ఇల్లు చేపడుతున్నామని, కల్లూరు మండలం లో పైలెట్ ప్రాజెక్టు గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం జరుగుతున్న సందర్భంలో వారికి మొదటి విడత లక్ష రూపాయలు అందరి అకౌంట్లో కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం డబ్బులు జమ చేసిందని వివరాలతో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇల్లు ప్రక్రియలో సత్తుపల్లి నియోజకవర్గం అగ్ర గ్రామీగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, పోటు అర్జున్ రావు, నల్లగట్ల పుల్లయ్య, గూడ జోజి, ఆలకుంట నరసింహారావు, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్, మహిళా కాంగ్రెస్ నాయకులు పంచాయతీ సెక్రెటరీ, ప్రభుత్వ అధికారులు, ఎస్సై కల్లూరు మండలం, పట్టణం లోని అన్ని పంచాయతీల ఇందిరమ్మ కమిటీలు, కల్లూరు మండలం, పట్టణం కాంగ్రెస్ నాయకులు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# పాలిటెక్నిక్ లో అరుణోదయ స్కూల్ విద్యార్థిని యర్రనూక శ్వేత చంద్ర టాపర్

**పెనుబల్లి, మే 24, (ప్రభాతవార్త):** పాలిసెట్ లో వీఎమ్. బంజర్ అరుణోదయ మెరిట్ స్కూల్ విద్యార్థిని యర్ర నూక శ్వేత చంద్ర స్టేట్ ర్యాంక్ సాధించింది. పెనుబల్లి మండలం పాత కుప్పెనకుంట్ల గ్రామం జానకి పురానికి చెందిన శ్వేత చంద్ర అరుణోదయ మెరిట్స్ స్కూల్లో పదవ తరగతి వరకు చదివి అక్కడే పాలిసెట్ కి ప్రిపేర్ అయింది. 202425 సంవత్సరం పాలిసెట్ లో 268 స్టేట్ ర్యాంక్, మండల ఫస్ట్ ర్యాంక్ సాధించి ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా అరుణోదయ మెరిట్స్కూల్ డైరెక్టర్ శంకర్, ప్రిన్సిపల్, అధ్యాపక సిబ్బంది శ్వేత చంద్రకు అభినందనలు తెలియజేసారు.




# పాలిటెక్నిక్‌లో హర్షకు 772 వ ర్యాంక్..



**సత్తుపల్లి మే 24 (ప్రభాతవార్త) :** ప్రభుత్వం శనివారం విడుదల చేసిన పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ ఫలితాల్లో సత్తుపల్లి విశ్వశాంతి విద్యాలయానికి చెందిన ఎండి హర్షియా బైపీసీ విభాగంలో 772వ ర్యాంకు, ఎంపీసీ విభాగంలో 1235 వ రాంక్ సాధించింది పాఠశాల పేరు నిలబెట్టింది . ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాలలో హర్షియా 569 మార్కులు సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా పాఠశాల యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు నరుకుళ్ళ సత్యనారాయణ, ఉపాధ్యాయులు హర్షియాకు అభినందనలు తెలిపారు. ముస్లిం మైనార్టీ విద్యార్థినుల విభాగంలో ఖమ్మం జిల్లాలో అత్యధిక మార్కులు(569 )సాధించిన విద్యార్థినిగా హర్షియాకు ప్రత్యేక గుర్తింపు లభించింది.

# ఈ నెల 30న కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులుగా ఎం.తిరుపతిరావు**

**పెనుబల్లి, మే 24, (ప్రభాతవార్త):** కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వము అధికారం చేపట్టిన నాటి నుండి పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు రాయితీలు కలిపిస్తూ పేదలకు మాత్రం భారాలు మోపుతున్నారని గ్రామీణ పేదలకు బువ్వ పెడుతున్న ఉపాధి హామీ చట్టాన్ని కూడా ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నారని ఈ కుట్రలకు వ్యతిరేకంగా ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాయం తిరుపతిరావు పిలుపునిచ్చారు. శనివారం చలమల సూర్యనారాయణ భవనంలో జరిగిన సమావేశంలో గాయం తిరుపతిరావు మాట్లాడుతూ మోడీ 11 సంవత్సరాల పాలనలో ప్రజలపైన భారాలు మోపడం తప్ప వారికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. దేశవ్యాప్త పోరాట ఫలితం 2005లో వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి అనేక రకాలైన కొర్రీలు పెడుతూ కొత్త కొత్త జీవోలు తీసుకొచ్చి చట్టాన్ని ఎత్తివేయాలనే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. కూలీలకు రోజు కూలీ 600 ఇవ్వమంటే 307 రూపాయలు నిర్ణయించి, 150 వందల నుంచి 200 రూపాయలు ఇవ్వడం ఏమిటి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి 6 కోట్ల పని దినాలు అవసరం ఉంటే 3 కోట్ల పని దినాలను కల్పించడమేమిటి అని కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని తిరుపతిరావు ప్రశ్నించారు. చట్టంలో కార్మికులు తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంటు, మెడికల్ కిట్టు లాంటి మౌలిక సౌకర్యాలు ఉంటే వాటిని అమలు చేయడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. సిఐటియు రాష్ట్ర నాయకులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రభుత్వాలు రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న వేతనాలు విడుదల చేసి కొత్త జాబ్ కార్డులు ఇచ్చి నూతన పనిముట్లు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇచ్చి పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలని, ప్రమాదంలో గాయపడిన కార్మికులకు ఉచిత వైద్యం అందించాలని, చనిపోతే 10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, సంవత్సరానికి 200 వందల రోజుల పని దినాలు కల్పించి రోజు కూలి 600 ఇవ్వాలని కోరారు. వీటి సాధన కోసం 30వ తేదీన నిర్వహిస్తున్న ధర్నాలో ఉపాధి హామీ కార్మికులు వందలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తడికమళ్ళ చిరంజీవి, ఖండే సత్యం, చిట్టి మోదుల కృష్ణ, బెజవాడ సాయి శేషు, బల్లి అబ్రహం, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలను ప్రోత్సహించి యువతకు చేయూతనివ్వాలి

## - బిఆర్ఎస్ మండల నాయకులు కీసర సంకీర్త రెడ్డి



**తిరుమలాయపాలెం, మే 24(ప్రభాత వార్త) :**

క్రీడలను ప్రోత్సహించి యువతకు చేయూతనివ్వాలని బి.ఆర్.ఎస్ మండల నాయకులు కీసర సంకీర్త రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆయన చంద్రు తండా గ్రామంలోని క్రీడాకారులకు క్రికెట్ కిట్ తో పాటు వాలీబాల్ కిట్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ...యువత క్రీడాకారులుగా ఎదిగి, గ్రామంతో పాటు నియోజకవర్గానికి వన్నె తేవాలని కోరారు. ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తితో లక్ష్యాలు ఏర్పరచుకొని, వాటిని సాధించే దిశగా కృషి చేయాలని, ప్రతి ఒక్కరు క్రీడలను ప్రోత్సహించి యువతకు చేయూతని ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో, బోడ నవీన్, బోడ నితిన్, బోడ అఖిల్, వాసు యాదవ్, అఖిల్, సంతోష్, నరేష్, సందీప్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ పివి శ్రీనివాసరావును కల్సిన ప్రెస్ క్లబ్ కార్యదర్శి ప్రసాదరావు

**నేలకొండపల్లి, మే 24 ప్రభాతవార్త;**



తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషనర్ గా నియమితులైన సీనియర్ పాత్రికేయుడు పీవీ శ్రీనివాసరావు తొలిసారిగా శనివారం ఖమ్మం నగరం కు వచ్చారు. ఖమ్మం నగరం లోని ఐఎంఏ హాల్ లో పివి మిత్రబృందం ఆధ్వర్యంలో నూతన కమీషనర్ పివి శ్రీనివాసరావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పివి శ్రీనివాసరావు ను నేలకొండపల్లి ప్రెస్ క్లబ్ కార్యదర్శి భైరం ప్రసాద్ రావు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# రాహుల్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేద్దాం

## - యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను

## - చిబ్‌వైట్ టీ షర్ట్ శిక్షణ శిబిరంలో పాల్గొన్న భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

**కొత్తగూడెం టౌన్, మే 24 – ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కీసర బాలవికాస కేంద్రంలో నిర్వహిస్తున్న వైట్ టీ షర్ట్ 3రోజుల శిక్షణ శిబిరం ముగిసింది. ముగింపు రోజు ముఖ్య అతిథులుగా పాల్గొన్న యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ యువజన కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి మాట్లాడుతు రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైట్ టీ షర్ట్ ఉద్యమం చాలా గొప్పదని, వైట్ టీ షర్ట్ ఐదు మార్గదర్శక సూత్రాలకు చిహ్నం అన్నారు. కరుణ, ఐక్యత, అహింస, సమానత్వం, అందరికీ పురోగతిని ప్రతిభింబిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ వెన్నెముక లాంటిదని దేశవ్యాప్తంగా పార్టీ అభివృద్ధికి ఇది తోడ్పాటునిస్తుందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానాలను, కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను యువజన కాంగ్రెస్ నాయకులు మరింత ముందుకు తీసుకెళ్లి దేశంలో బీజేపీ నియంత పాలనకు చరమగీతం పాడాలని సూచించారు. దేశం కోసం నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఎన్నో త్యాగాలు చేశారని వారి వారసుడిగా రాహుల్ గాంధీ కూడా దేశ ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని, ఆయన్ని ఆదర్శంగా తీసుకుని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేయాల్సిన యువజన కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలన్నారు. సోషల్ మీడియాలో కూడా యువత ముందు ఉండాలని కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం శిక్షణ శిబిరంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్ లను అందించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ బృందం పాల్గొన్నారు.

# కేరళ తరహా ప్రజాపంపిణి తీసుకరావాలి

## - లబ్ధిదారుల ఎంపిక గ్రామసభలో జరపాలి

## - ఉపాధీ హామీ రక్షణకు పోరాటం - వ్యకాస

**కారేపల్లి మే 24 ప్రభాతవార్త :**



నిరు పేదలకు నిత్యావసర వస్తువులను అందించటానికి కేరళ తరహా ప్రజాపంపిణి వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. కారేపల్లిలో నిర్వహిస్తున్న ఉపాధీ పనులను వ్యకాస బృందం శనివారం పరిశీలించింది. ఈసందర్భంగా కూలీలను ఉద్దేశించి నాగేశ్వరరావు మాట్లాడుతూ బహిరంగ మార్కెట్ దోపిడి నుండి రక్షించి పేదలకు నిత్యావసర వస్తువులు అందించటానికి కోసం ప్రారంభించిన చౌక దూకాణాలను పాలకులు బియ్యం పంపిణికే పరిమితం చేశారని విమర్శించారు. పేదల కోసం పెట్టిన పథకాలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిధుల కోతలు తప్ప పెంచిన దాఖలాలు లేవన్నారు. ఉపాధీ హామీ పథకానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపు తగ్గించారన్నారు. ఉపాధీ పనులను పేదలకు దూరం చేయటానికి పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించకుండా, కొలతలు, ఫోటో దింపు పద్దతి ని తీసుకవచ్చారన్నారు. 200 రోజుల పని దినాలు కల్పించాలని,కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలీ రూ. 600 చెల్లించాలని, వసతులు, పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనులు కల్పించే ఫీల్డ్ అసిస్టెంట్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాల ఎంపికను పారదర్శకంగా గ్రామసభలో చేయాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం ఉంటే ప్రభుత్వానికే చెడ్డ పేరు వస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ వేగవంతం చేయటంతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధీ హామీ రక్షణ, ప్రజా సమస్యలపై ఈనెల 30 ఖమ్మం కలెక్టరెట్ ఎదుట జరిగే ధర్నాకు తరలిరావాలనికోరారు. ఈకార్యక్రమంలో అన్నారపు కఅష్ణ, అగోల్ల హరి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, దిండు సీతారాములు, అదెర్ల ఏలియాబాయి, శ్రీరాములు, వేణు, నాగరాజు,సుశీల, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.




# గోశాలకు ట్రాక్టర్ వరిగడ్డి వితరణగా అందజేత

**నేలకొండపల్లి, మే 24 ప్రభాతవార్తః**



నేలకొండపల్లి గ్రామంకు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకుడు, వ్యాపార ప్రముఖుడు, ఉదయసాయి ఏజెన్సీస్, సుగుణ బేకరి యాజమాని మాటూరి సుబ్రమణ్యం,శ్రీదేవి దంపతుల కుమార్తె ఉదయలక్ష్మీ జన్మదినోత్సవంను పురస్కరించుకుని వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం నేలకొండపల్లి నుంచి ఖమ్మం నగరం లోని శ్రీవెంకటేశ్వర గోశాలకు ఒక ట్రాక్టర్ వరిగడ్డిని వితరణగా అందచేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఇంటర్నేషనల్ సీనియర్ వైస్‌ప్రసిడెంట్ వాసవి ప్రధాత రేగూరి హనుమంతరావు, స్దానిక వర్తక సంఘం అధ్యక్షుడు యర్రా నాగేశ్వరరావు, రీజియన్ ఛైర్మన్ తెల్లాకుల అశోక్, డిస్ట్రిక్ట్ ఇంఛార్జ్ దోసపాటి చంద్రశేఖర్, వాసవి క్లబ్ ప్రముఖులు యెండూరి బ్రహ్మం, దోసపాటి అచ్చుతరామయ్య, కొత్త క్రాంతి కిరణ్, మాటూరి శేషగిరిరావు, బోనగిరి రామశేషయ్య, కొప్పు కృష్ణమూర్తి, తెల్లాకుల జయశ్రీ, కొత్త కరుణ తదితరులు పాల్గొన్నారు.

# గుణాత్మక విద్యను విద్యార్దులకు భోదించాలి

## - పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు

**నేలకొండపల్లి, మే 24 ప్రభాతవార్తః**



నూతన సాంకేతికను ఉపయోగించి గుణాత్మక విద్యను ఉపాధ్యాయులు విద్యార్దులకు అందించి, తద్వారా వారి అభ్యున్నతికి కృషి చేయాలని పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. శనివారం నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమంను ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సాంకేతికను ఉపయోగించి విద్యార్దులకు ఆసక్తిగా ఆలోచింపచేసేలా ఉపాధ్యాయులు విద్యా భోదన చేయాలని ఆయన చెప్పారు. బడిబాట కార్యక్రమంలో ఆవాస ప్రాంతాల పిల్లలను పెద్దలు, తల్లిదండ్రుల సహకారంతో ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన చెప్పారు. విద్యారంగాన్ని పటిష్టపర్చడమే కాక, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన చెప్పారు. ఉపాధ్యాయులకు రావలసిన డిఏ, బకాయిలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పిఆర్సిలను సకాలంలో అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారావు, జిల్లా ఉపాధ్యక్షులు టి.రత్నకుమార్, కట్ట శేఖర్‌రావు, తాళ్ళూరి చంద్రశేఖర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బోయిన శ్రీనివాసరావు, టి.సురేష్, సంఘం నాయకులు అనంతు నరేందర్, బొమ్మ శ్రీను, జాన్సీ, భవాని, కోమలి, ఎస్.వెంకటేశ్వర్లు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లలా సాగుతున్న ప్రజా ప్రభుత్వ పాలన





## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**తిరుమలాయపాలెం, మే 24 (ప్రభాతవార్త)**

సంక్షేమం, అభివృద్ధి జోడెడ్లల ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మంత్రి, తిరుమలాయపాలెం మండలంలో ఆయన పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా నుండి మన్నెగూడెం వరకు 375 లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు, పాతర్లపాడు క్రాస్ రోడ్ నుండి రావి చెట్టు తండా రోడ్డు వరకు 27 కోట్ల అంచనా విలువతో రెండు వరుసల రహదారిగా అభివృద్ధి పరుచు పనులు, మహ్మదాపురంలో బోడతండ నుండి సుబ్లేడు, మేడిదపల్లి రోడ్డు నుండి భవాని గుడి వరకు 315 లక్షలతో బిటి రోడ్డు, తెట్టెలపాడు గ్రామంలో ఏడు అంతర్గత సిసి రోడ్లు, గోపాలపురం నుండి జల్లేపల్లి వరకు 38 కోట్ల రూపాయిలతో రెండు వరసల రహదారి పనులకు, నిర్మించనున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి తన పర్యటనలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, హౌస్సింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఏడిఏ సరిత, తిరుమలాయపాలెం తహసీల్దార్ లూథర్స్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, కూసుమంచి మండల తహశీల్దార్ కరుణశ్రీ, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక బాధ్యత గల పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దాలి

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**పినపాక, ప్రభాతవార్త**

విద్యారంగంలో రాష్ట్రంలోనే నియోజకవర్గన్ని రోల్‌మోడల్‌గా నిలుపాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఐలాపురం కేజీబీవీ పాఠశాలలో జరుగుతున్న ప్రాథమిక ఉపాధ్యాయుల మండల స్థాయి శిక్షణ కార్యక్రమంలో శనివారం ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే నిరోద్యోగుల కోసం మెగా డీఎస్సీ నిర్వహించి నెల రోజుల్లోనే ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. ప్రైవేటు సంస్థల కన్నా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, భోజనం అందుతుందన్నారు. తాను తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే పినపాక, అశ్వాపురంలో జూనియర్ కాలేజీని, మణుగూరు డిగ్రీ కాలేజీలు తీసుకువచ్చామని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్య అభివృద్ధికై అనేక నిధులు కేటాయించామని తెలిపారు. అనంతరం ఎదుళ్ల బయ్యారం గ్రామానికి చెందిన కిసరా పెద్ద బ్రహ్మారెడ్డి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఎంఈఓ నాగయ్య, కరక గూడెం ఎంఈఓ స్వర్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కొరస ఆనంద్, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

### రఘునాథపాలెం మండలంలో పర్యటించి మైనర్ బ్రిడ్జి, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

**రఘునాథపాలెం మే 24 ప్రభాతవార్త**

చేపట్టిన ప్రతి అభివృద్ధి పనులు వర్షాకాలం లోపు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, రఘునాథపాలెం మండలం కోటపాడు గ్రామంలో ఎస్సి కాలనీ నందు సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సిసిరోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, ఎఫ్.డి.ఆర్. నిధులు 99 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కోయచలక కమలాపురం రహదారిపై చేపట్టిన మైనర్ బ్రిడ్జి పున: నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూకోటపాడు గ్రామంలో చేపట్టిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైన్, మైనర్ బ్రిడ్జి నిర్మాణ పనులు వర్షాకాలం లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో ఉంటున్న పేద ప్రజలకు మొదటి దశలో ఎంపిక చేసి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామంలోని అంగన్వాడి కేంద్రానికి కాంపౌండ్ వాల్, కమ్యూనిటీ హాల్ నిర్మాణం ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు, ఎంపీడీవో అశోక్ కుమార్ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ కొంటె ముక్కుల నాగేశ్వరరావు దీప్లా నాయక్ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆలోచన నుంచి మరో మార్గదర్శకం

## - బయోచార్ జిల్లాలో బయోచార్‌తో ముందుకు వెళ్లాలని ఆకాంక్ష

**కొత్తగూడెం, మే 24 - ప్రభాతవార్త:**





తక్కువ ఆక్సిజన్ (గాలి) తో ఎండిపోయిన మొక్కలు, పనికిరాని చెట్ల కొమ్మలను కాల్చడం ద్వారా ఏర్పడే శాశ్వత కార్బన్ నిల్వతో కూడిన బొగ్గే బయోచార్" అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ప్రకృతి వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా బయోచార్ తయారీకి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రాధాన్యత ఇస్తున్నారు. ఈ దిశగా ఆయన కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం పక్కనే స్వయంగా మొట్టమొదటి ప్రయోగాత్మక ప్రదర్శనను నిర్వహించారు. ముందుగా ఒక ఖాళీ డ్రమ్ తీసుకొని దాని కింద భాగంలో గాలి ప్రవేశించేలా రంధ్రాలు చేశారు. ఆ డ్రమ్‌ను మూడు సిమెంట్ రింగుల మధ్య ఉంచి, అడుగులో ఎండిన ఆకులు వేసి మంట వెలిగించారు. పైభాగంలో ఎండిపోయిన, పనికిరాని మొక్కల భాగాలను వేసి, డ్రమ్‌కి మూత పెట్టారు. రింగుల మధ్యలోనూ ఆకులు, పొట్లులు వేసి మంట పెట్టడంతో లోపల ఏర్పడే పొగ తక్కువగా ఉంటుంది. తక్కువ ఆక్సిజన్‌లో కాలిన మొక్కలు బూడిదగా మారకముందే వాటిని నీటితో చల్లార్చితే, ఏర్పడిన బొగ్గును బయోచార్ అంటారని కలెక్టర్ స్వయంగా ప్రదర్శించారు. దీనిని పొడి లాగా చేసి పంటపొలాల్లో వాడితే మంచి ఫలితాలు ఇస్తాయని పేర్కొన్నారు, దీనికి పశు మూత్రం జోడించి ఉపయోగిస్తే మరింత ఫలితం ఉంటుందని తెలిపారు. బయోచార్ అంటే ఏమిటి? కలెక్టర్ మాటల్లో... బయోచార్ అనేది పంట మిగులు, ఎండిపోయిన మొక్కలు, చెట్ల కొమ్మలు వంటి జీవ పదార్థాలను తక్కువ ఆక్సిజన్ ఉన్న పరిస్థితుల్లో కాల్చి తయారుచేసే ప్రకృతి మిత్ర పదార్థం. ఇది శాశ్వతంగా కార్బన్ నిల్వ చేస్తూ, నేల ఆరోగ్యాన్ని పెంపొందించే గుణాలు కలిగి ఉంటుంది. కలెక్టర్ బయోచార్ యొక్క ఉపయోగాలను ఈ విధంగా వివరించారు: మట్టిలో జీవ పదార్థం పెంపు, నీటి నిల్వ సామర్థం మెరుగుదల, ఎరువుల అవసరం తగ్గింపు, వాతావరణ మార్పుల ప్రతికూలతలను తగ్గించే శాశ్వత కార్బన్ నిల్వ, నేల స్థిరంగా ఉండేలా చేయడం వంటి ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. పంట అనంతరం మిగిలిన మొక్కల చెత్త, గ్రామ శుభ్రపరిచే పనుల్లో వెలువడే చెట్ల భాగాలు వంటి వనరులు విరివిగా లభిస్తున్నాయి. వీటిని వినియోగించి గ్రామస్థాయిలో చిన్న బయోచార్ యూనిట్లు ఏర్పాటు చేస్తే, రైతులకు ఆర్థికంగా లాభదాయకంగా ఉండటమే కాకుండా, స్వయం ఉపాధికి మార్గం సుగమమవుతుంది. ఇది ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఉత్తమ మార్గంగా నిలుస్తుందని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు.